జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 6 సంచిక 57 | హైదరాబాద్, డిసెంబరు 22 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


## క్రీస్తు కాంక్షినట్టు ఉంటే...

# యుద్ధాలు జరగవు

### కరుణ, దయ గురించి ఎంత ఎక్కువ ప్రచారం చేస్తే అంత మంచిది: సీఎం కేసీఆర్




హైదరాబాద్ : క్రీస్తు సూచనలు పాటిస్తే ఇతరుల పట్ల అసూయ, ద్వేషం ఉండవని అసలు యుద్ధాలు జరగవని.. జైళ్ల అవసరం కూడా ఉండదని సీఎం కేసీఆర్ అన్నారు. తుది శ్వాస విడిచే వరకు వసుధైక కుటుంబంగా ఉండాలని కాంక్షించిన వ్యక్తి జీసస్ అని గుర్తు చేశారు. క్రీస్తు తర్వాత అనేక మంది స్వేచ్ఛ కోసం స్వతంత్రం కోసం ప్రయత్నం చేశారని చెప్పారు. క్రీస్తు మార్గంలో పయనించి.. విజయం సాదిద్దామని కోరుకుందామన్నారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కేసీఆర్ పాల్గొన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన క్రైస్తవ పెద్దలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 20 ఏళ్ల క్రితం దిక్కులేని స్థితిలో చిన్న బుచ్చుకొని కూర్చున్న స్థితిలో జై తెలంగాణ అంటూ ఉద్యమం స్టార్ట్ చేశామని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ సాధించాం.. ఇప్పుడు జై భారత్ అంటూ మళ్లీ పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. కులం జాతి వర్గం అని లేకుండా అన్ని పండుగలను ఘనంగా జరుపుకుంటున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ఇది దేశానికి ఆదర్శమన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరిగిందని.. కొత్త యుద్దానికి సమర శంఖం పూరించామని తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప దేశంగా, శాంతికాముక దేశంగా భారత్ ను తీర్చిదిద్దాలన్నారు. క్రిస్టియన్ల కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని.. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రిస్టియన్ మత పెద్దలతో త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. (మిగతా 2లో..)

# భారత్‌లోకి కరోనా కొత్త వేరియంట్ బిఎఫ్ 7

### విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రయాణికులకు కొవిడ్ పరీక్షలు : కేంద్రం



ఢిల్లీ: కరోనా వైరస్ చైనాలో మరోసారి వేగంగా విజృంభిస్తోంది. ఓమిక్రాన్ ఉపరకమైన బీఎఫ్.7 వేరియంట్‌కు చెందిన మూడు కేసులు తాజాగా నమోదైనట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తొలి కేసును గుజరాత్ బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ అక్టోబర్ నెలలోనే గుర్తించింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ వేరియంట్ కేసులు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా గుజరాత్?లో రెండు కేసులు, ఒడిశాలో ఒక కేసు నమోదైంది. భారత్?లో బీఎఫ్.7 వెలుగు చూసినప్పటికీ.. కేసుల్లో పెరుగుదల లేదని కోవిడ్ పై కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ ఏర్పాటు చేసిన సమావేశంలో నిపుణులు వెల్లడించారు. అయినప్పటికీ.. వ్యాప్తిలో ఉన్న వాటితోపాటు కొత్తగా బయటపడుతోన్న వేరియంట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని సూచించారు. ఈ నేపథ్యంలోనే జీనోమ్ సీక్వెన్సింగ్ పై దృష్టి పెట్టాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. ప్రస్తుతం చైనాలో ఒమిక్రాన్ వేరియంట్, దాని ఉపరకాల విజృంభణ కొనసాగుతోంది. బీజింగ్ వంటి నగరాల్లో బీఎఫ్.7 వేరియంట్ ప్రధానంగా వ్యాపిస్తోంది. ఈ వేరియంట్ కారణంగానే చైనా వ్యాప్తంగా కొవిడ్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇదివరకు ఇన్‌ఫెక్షన్ బారిన పడకపోవడం, వ్యాక్సిన్ సమర్థత కారణంగా అక్కడి ప్రజలు తక్కువ రోగనిరోధక శక్తి కలిగి ఉండటం వంటివి చైనాలో వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందడానికి కారణంగా తెలుస్తోందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఒమిక్రాన్ వేరియంట్ బీఏ5కు చెందిన ఉపరకమే బీఎఫ్.7. విస్తృత వేగంతో వ్యాప్తి చెందే ఈ వేరియంట్‌కు బలమైన ఇన్‌ఫెక్షన్ కలిగించే సామర్థ్యం కూడా ఉంది. దీని ఇంక్యుబేషన్ వ్యవధి కూడా చాలా తక్కువ. అంతేకాకుండా రీఇన్‌ఫెక్షన్ లేదా వ్యాక్సిన్ తీసుకున్న వారిలోనూ ఇన్‌ఫెక్షన్ కలిగించే సామర్థ్యం ఈ వేరియంట్‌కు ఉందని నిపుణులు చెబుతున్నారు. చైనాలోనే కాకుండా అమెరికా, బ్రిటన్‌తో పాటు బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, డెన్మార్క్ వంటి ఐరోపా దేశాల్లోనూ ఈ వేరియంట్ ఇప్పటికే వెలుగు చూసింది. (మిగతా 2లో..)



### నిమ్స్‌లో 24 గంటల్లో నాలుగు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు

హైదరాబాద్ : నిమ్స్ వైద్యులు రికార్డు సృష్టించారు. కేవలం 24 గంటల్లోనే నాలుగు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు నిర్వహించి అద్వితీయమైన ఘనత సాధించారు. రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఖర్చు అయ్యే ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్సను ఆరోగ్య శ్రీ పథకం కింద పేద రోగులకు ఉచితంగా నిర్వహించారు. గత నాలుగైదు సంవత్సరాల నుంచి డయాలసిస్ చికిత్స పొందుతున్న బాధితులకు బ్రెయిన్ డెడ్ అయిన ముగ్గురు రోగుల నుంచి కిడ్నీలను మార్పిడి చేశారు. ఒకరేమో బతికుండగానే కిడ్నీని దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ నాలుగు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ కూడా విజయవంతం (మిగతా 2లో..)

# ఓఆర్ఆర్ లీజుకు తీవ్ర పోటీ!

### బిడ్లు దాఖలు చేసిన అదానీ, తదితర ఇన్‌ఫ్రా కంపెనీలు..



హైదరాబాద్, : రాజధాని హైదరాబాద్‌కు మణిహారంగా ఉన్న అవుటర్ రింగురోడ్డు(ఓఆర్ఆర్) దీర్ఘకాలిక లీజు కోసం దేశంలోని ప్రముఖ ఇన్‌ఫ్రా కంపెనీలతో పాటు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఫండ్ సంస్థలు పోటీ పడుతున్నాయి. వీటిలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు కేకేఆర్‌తో పాటు కెనడియన్ పెన్షన్ ఫండ్స్ సిపిపి ఇన్వెస్ట్‌మెంట్స్( సిపిపిఐబీ)లతోపాటు కేంద్ర ప్రభుత్వ ఇన్‌ఫ్రా సంస్థ ఎన్ఐఐఎఫ్ కూడా ఉన్నట్లు సమాచారం. 158 కిలోమీటర్ల ఈ రోడ్డు ప్రాజెక్టును హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ రూ. 6 వేల కోట్ల వ్యయంతో నిర్మించింది. 30 సంవత్సరాలు టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) పద్ధతిలో పూర్తిస్థాయిలో ఈ టోల్ రోడ్డును అప్పగించేందుకు నిర్ణయించిన ప్రభుత్వం ఇందుకుగాను బిడ్లను ఆహ్వానించింది. ఈ బిడ్లకు తుది గడువు జనవరి 16 కాగా 28వ తేదీ ఫైనాన్షియల్ బిడ్లు ఓపెన్ చేసి ఎక్కువ కోట్ చేసిన కంపెనీకి ఓఆర్ఆర్‌ను కట్టబెట్టనున్నారు.

**వాయిదాల పద్ధతిలో లీజు మొత్తాన్ని చెల్లించనున్న కంపెనీ**

బిడ్లలో ఎక్కువ మొత్తాన్ని కోట్ చేసిన కంపెనీకి ఓఆర్ఆర్‌ను అప్పగిస్తూ హెచ్‌జీసీఎల్ అధికారులు ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకోనున్నారు. ఒప్పందం చేసుకునే సమయంలో కోట్ చేసిన మొత్తంలో 20 శాతం వరకు చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం నిర్ణీత తేదీల్లో వాయిదాలు చెల్లించాల్సి ఉంటుంది. ఒప్పందం జరిగిన తర్వాత అపాయింటెడ్ డే నుంచి టోల్ రోడ్డు మొత్తం సదురు కంపెనీ ఆధీనంలోకి వెళ్లడంతో పాటు టోల్ మొత్తాన్ని ఆ కంపెనీయే వసూలు చేయనుంది.

**భవిష్యత్తు టోల్ ఆదాయంపై కంపెనీల భారీ ఆశలు**

భవిష్యత్తు టోల్ ఆదాయంపైనే బిడ్లు దాఖలు చేసిన ఇన్‌ఫ్రా కంపెనీలు ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లాంటి రోజురోజుకు విస్తరిస్తున్న మహా నగరానికి కీలకంగా ఉన్న అవుటర్ రింగురోడ్డుపై భవిష్యత్తులో ట్రాఫిక్ విపరీతంగా పెరిగి ఏడాది తర్వాత ఏడాది వచ్చే ఆదాయంలో వృద్ధి చెందడం ఖాయమని కన్సల్టెంట్లు ఇచ్చిన నివేదికల మీద ఆధారంగా కంపెనీలు బిడ్లకు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. రూ.7 వేల కోట్ల వరకు ఓఆర్ఆర్‌కు చెల్లించేందుకు కంపెనీలు సిద్ధమైనట్లు చెబుతున్నారు.

# తెలంగాణ అభ్యుదయం.. దేశానికి మహోదయం..

### పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



హైదరాబాద్ : 'తెలంగాణ అభ్యుదయం.. దేశానికి మహోదయం' పేరుతో హైదరాబాద్ జలమండలిలో ఓఎస్‌డీ పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న కన్నోజు మనోహరాచారి రచించిన పుస్తకాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రగతి భవన్‌లో బుధవారం ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత వ్యవసాయం, పశుపోషణ, సాగునీరు, విద్య, వైద్యం, మున్సిపల్ పరిపాలన, పోలీస్, ఐటీ, అటవీ రంగాల్లో గత ఎనిమిదేళ్లలో సాధించిన అభివృద్ధిని ఈ పుస్తకంలో వివరంగా పేర్కొన్నందుకు రచయిత మనోహరాచారిని మంత్రి అభినందించారు.శరవేగంగా పురోగమిస్తున్న పట్టణ ప్రగతిలో భాగంగా 141 మున్సిపాలిటీలు, పలు పట్టణాభివృద్ధి సంస్థల ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశాభివృద్ధిలో ఒక వినూత్నమైన, అద్భుతమైన రాష్ట్రంగా బలపడుతోందని పేర్కొన్నారు. దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ ఐటీ సెక్టార్ ఉందన్నారు. రాష్ట్రం సాధించిన, సాధిస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ పుస్తకంలో పేర్కొనడం అభినందనీయమైన విషయమని మంత్రి కేటీఆర్ అన్నారు.జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్ పుస్తక రచయిత మనోహరాచారిని ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మా రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, దూలం సత్యనారాయణ, శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసింది: కిషన్ రెడ్డి



హైదరాబాద్ :రాష్ట్రం ప్రభుత్వం అభివృద్ధి అంటే హైటెక్ సిటీ వైపే చూపిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కానీ ఓల్డ్ సిటీ, సికింద్రాబాద్?తో పాటు..పలు డివిజన్లలోని ప్రజల సమస్యలను మాత్రం గాలికొదిలేసిందని మండిపడ్డారు. బస్తీల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. రోడ్లు సరిగా లేక, మురుగునీరు పారుతూ జనం అవస్థలు పడుతున్నారని చెప్పారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్?మెట్ డివిజన్ హనుమాన్ టెంపుల్ కమ్యూనిటీ హాల్ నుండి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్రను నిర్వహించారు. డివిజన్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే తాను పాదయాత్ర చేస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అంతకుముందు హైదరాబాద్ నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్ నగర్, మల్లేపల్లి డివిజన్లలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఆఫీస్ నగర్ డివిజన్ పరిధిలోని దాయిబాగ్?లో వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డివిజన్?లో నెలకొన్న సమస్యలపై అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. డివిజన్?లో స్ట్రీట్ లైట్లు, గుంతలకు సంబంధించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హైదరాబాద్?లో మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న బస్తీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీని మాత్రమే అభివృద్ధి చేస్తుందన్నారు. బస్తీలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధిలైట్లకు నిధులు కేటాయించని పరిస్థితి నెలకొందన్నారు. అందుకే హైదరాబాద్లో బస్తీలు అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.


ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004

https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!

జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.

ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.

అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## నిమ్స్‌లో 24 గంటల్లో నాలుగు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయని నిమ్స్ వైద్యులు ప్రకటించారు. నిమ్స్ యూరాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ రామచంద్రయ్య, డాక్టర్ రఘువీర్, డాక్టర్ చరణ్ కుమార్, డాక్టర్ ధీరజ్, డాక్టర్ వినయ్, డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ్, డాక్టర్ జానకి, డాక్టర్ విష్ణు, డాక్టర్ పవన్, డాక్టర్ హర్ష, డాక్టర్ సూరజ్, డాక్టర్ పూవరసన్, డాక్టర్ అనంత్, డాక్టర్ షారూక్, అనస్థషీయా డాక్టర్లు డాక్టర్ పద్మజా, డాక్టర్ నిర్మల, డాక్టర్ ఇందిరా, డాక్టర్ గీత కలిసి శస్త్ర చికిత్సలు నిర్వహించారు.

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధిబుధవారం రోజున అనగా 21.12.2022 సమయం మూడు గంటల 40 నిమిషాలకు, ఇబ్రహీంపట్నం చెరువు, ఉప్పరిగూడ రోడ్డు పోచమ్మ గుడి వద్ద మడుపు గోపాల్ అను వ్యక్తి తన యజమాని రామ్ రెడ్డి లాండ్ లో పైప్ లైన్ కోసం జెసిబి తో అక్కడే పని చెపిస్తుండగా, దురువాసన రావడం తో అక్కడికి వెళ్ళి చూడగా ఒక గుర్తు తెలియని మగ మనిషి చనిపోయి ఉన్నది గమనించి తన యజమానికి చెప్పగా, అట్టి రామ్ రెడ్డి ఇబ్రహీంపట్నం పోలీస్ వారికి ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళి చూడగా నీటిలో అట్టి వ్యక్తి చనిపోయి వ్యక్తి చనిపోయి కుళ్ళిన స్తితిలో పైకి తేలుతున్నాడు, వయస్సు సుమారు 35-40 సం. మరియు అతనికి మృతదేహంపై నల్లని స్పోర్ట్స్ పాంట్ కలదు. అట్టి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోధు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్.

## తహశీల్దార్ కార్యాలయం లో క్రైస్తవులకు దుస్తుల పంపిణీ



ప్రజాపాలన విలేకరి శంకరపట్నం డిసెంబర్ 21:శంకరపట్నం మండల తాసిల్దార్ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని నిరుపేద క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే నూతన దుస్తులను మండలంలోని పాస్టర్లకు బుధవారం రోజు తహసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నూతన సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టారని అయన అన్నారు. నూతన వస్త్రాలను ధరించి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, లక్ష్మణ్ రెడ్డి, కల్వల సర్పంచ్ భద్రయ్య, పాస్టర్స్ కుమార్, షద్రక్, సామ్యూల్, జాన్ విక్టర్, జోసెఫ్, తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

## కవిత పై మరో ఎఫ్ ఐ ఆర్

హైదరాబాద్, డిసెంబర్ 21, :ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ వేసిన మరో ఛార్జ్‌షీట్‌లో కీలక విషయాలు ప్రస్తావించింది. సమీర్ మహేంద్రు కేసులో దాఖలు చేసిన ఈ ఛార్జిషీట్‌లో ఎమ్మెల్సీ కవితతోపాటు, వైసీపీ ఎంపీ శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్‌రెడ్డి, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి పాత్రను వివరించింది. ఈ కేసులో బోయినపల్లి అభిషేక్, బుచ్చిబాబు, అరుణ్‌పిళ్లై ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్టు ఈడీ కోర్టుకు వివరించింది. ఇండోస్పిరిట్స్ సంస్థ అసలు భాగస్వాములు మాగుంట రాఘవ్‌రెడ్డి, కవిత అని తెలిపింది ఈడీ. ఇండో స్పిరిట్స్‌కు ఎల్ 1 కింద వచ్చిన షాపుల్లో కవితకు వాటా ఉందని ఈడీ అభియోగం మోపింది. ఇండో స్పిరిట్‌లో రామచంద్ర పిళ్లై వెనుక ఉన్నది కవిత అని ఈడీ తెలిపింది. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి తరఫున ప్రేమ్ రాహుల్ పనిచేస్తున్నారని వివరించింది. ఈ సంస్థ 14,05,58,890 సీసాల మద్యం విక్రయించి రూ.192.8 కోట్లు సంపాదించిందని పేర్కొంది. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్‌రెడ్డి, కె.కవిత, శరత్‌రెడ్డి నియంత్రణలో ఉన్న సౌత్‌గ్రూప్ రూ.100 కోట్ల ముడుపులను విజయ్‌నాయర్‌కు ఇచ్చిందని ఆరోపించింది. ఆప్ నేతల మధ్య కుదిరిన డీల్‌గా వెల్లడించింది. దీని ప్రకారం వంద కోట్లను ముందస్తుగా చెల్లించినట్టు పేర్కొంది వివరించింది. ఈ వంద కోట్లు వసూలకు వీలుగా ఇండోస్పిరిట్‌లో 65 శాతం వాటాను సౌత్‌గ్రూప్‌నకు ఇచ్చింది. ఈ వాటాను అరుణ్‌పిళ్లై, ప్రేమ్‌రాహుల్ అనే బినామీ ప్రతినిధులతో నడిపించారని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో పాత్ర ఉన్న 36 మంది 170 ఫోన్లను ధ్వంసం చేశారు. ఇందులో కవిత ఫోన్లు పది ధ్వంసమైనట్టు పేర్కొంది. అరుణ్‌పిళ్లై రూ.3.4 కోట్లు పెట్టుబడి పెట్టి 65శాతం లాభంతో రూ.32.26 కోట్లు వచ్చినట్లు ఈడీ వివరించింది. ప్రేమ్ రాహుల్ రూ.5 కోట్లు పెట్టినా ఎలాంటి లాభం చూపించలేదని తెలిపిరంది. ఈయన్ని దమ్మీగా చూపించి 65 శాతం వాటాను అరుణ్ పిళ్లై తీసుకున్నారని ఈడీ పేర్కొంది. ఇండో స్పిరిట్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ తరఫున సమీర్ మహేంద్రు 35శాతం వాటాగా రూ.5 కోట్ల పెట్టుబడితో 35శాతం లాభం పొందారని తెలిపింది. వీరిపై మనీలాండరింగ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రత్యేక కోర్టును ఈడీ కోరింది.

# యుద్ధాలు జరగవు

(మొదటి పేజీ తరువాయి)

**కరుణ, దయ గురించి ఎంత ఎక్కువ ప్రచారం చేస్తే అంత మంచిది**

మానవుడు పరిణితిని, పరిపక్వతను సాధిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమిస్తున్నప్పటికీ ఇటువంటి విషయాల్లో ఇంకా పురోగమనం చెందాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. దాని కోసం క్రమపద్ధతిలో ఏ మతానికి సంబంధించినటువంటి మత బోధకులైనా, మత కార్యాలయాలైనా ఆలయాలైనా చర్చిలైనా, మసీదులైనా, మరొకటైనా.. బౌద్ధ జైన మందిరాలైనా హ్యూమన్ ఇంపార్టెన్స్ గురించి, హ్యూమన్ క్వాలిటీస్, ఇంప్రూవ్‌మెంట్ గురించి, కరుణ, దయ వంటి గ్రేస్‌ఫుల్ జీవితం గురించి ఎంత ఎక్కువ ప్రచారం చేస్తే అంత మంచిదని ఈ సందర్భంగా పెద్దలందరికీ మనవి చేస్తున్నానని కేసీఆర్ పేర్కొన్నారు. అటువంటి ప్రపంచం రావాలని క్రీస్తు తర్వాత కూడా ఎందరో మహనీయులు, అనేక మంది స్వేచ్ఛ కోసం స్వాతంత్ర్యం కోసం, ప్రగతి కోసం అందరూ చక్కగా బతికేటటువంటి సమాజం కోసం ప్రయత్నాలు చేశారని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

**మనిషి ప్రేమించడం అలవాటు చేసుకోవాలి..**

క్రైస్తవులందరికీ హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మనిషి తనకు తాను ఏ విధంగా ప్రేమించుకుంటాడో, పొరుగువారిని, ఇతరులను కూడా ప్రేమించడం అలవాటు చేసుకోవాలని చెప్పి ఒక శాంతిదూతగా ప్రపంచానికి సందేశం ఇచ్చినటువంటి మహోన్నతమైనటువంటి దేవుని బిడ్డ జిసస్ క్రీస్తు. క్రీస్తు బోధనలు నిజంగా తూచా తప్పకుండా ఆదరిస్తే ఈ ప్రపంచంలో ఈర్ష్య, అసూయ, ద్వేషం, స్వార్థ్యం, ఇతరుల పట్ల అసహనం అనేవి ఉండనే ఉండవు.

**ప్రపంచంలో యుద్ధాలే జరగవు..**

ఒక మాటలో చెప్పాలంటే ప్రపచంలో యుద్ధాలే జరగవు. నేరస్తులుగా పరిగణించి జైళ్లలో ఉండే వారి కోసం జైళ్లే అవసరం ఉండవు. నిజంగా వారు చెప్పిన ప్రపంచం, వారు కలలగన్న ప్రపంచం, క్రీస్తు కాంక్షించిన ప్రపంచం, ఎంత ఉదాత్తమన, ఔన్నత్యమైనటువంటి, ఎంత గొప్ప మానవ ప్రపంచం. అది సాధించగలిగితే మనిషి దేవుడు అయిపోతాడు. ఆ సందేశం తీసుకునే వారు దేవదూత, దేవుని బిడ్డగా మన మధ్యకి వచ్చి చాలా ప్రయత్నం చేశారు. ఎన్నో హింసలకు, అవమానాలకు, నమ్మిన సొంత వ్యక్తుల చేతిలోనే హత్యకు గురయ్యేటువంటి పరిస్థితులను ఎదుర్కొంటూ కూడా తన చివరి క్షణంలో కూడా తుదిశ్వాస విడిచే వరకు విశాలమైనటువంటి ఈ భూమి అంతా వసుదైక కుటుంబంగా, యూనివర్స్ ఒక ఫ్యామిలీగా ఉండాలని ఆకాంక్షించిన మహోన్నతుడు మన క్రీస్తు. అట్లాంటి అనేక మంది పెద్దలు, శాంతిదూతలు, దైవ దూతలు మన మధ్యకు వచ్చి చెప్పారు.

**క్రీస్తు మార్గంలో పయనించడానికి ప్రయత్నిద్దాం..**

ఈ పవిత్రమైన క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసంలో మనందరం కూడా అటువంటి భావాలు అలవాటు చేసుకోవడానికి, ఆచరించడానికి ఆయన మార్గంలో పయనించడానికి ప్రయత్నిద్దామని, ఆ ప్రయత్నంలో మనం విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా క్రీస్తు భగవానుడిని ప్రార్థిస్తున్నాను. మన అందరికీ కూడా శుభం కలగాలని కోరుకుంటున్నాను. కార్డినల్ పూల ఆంథోని బిషప్ స్థాయి నుంచి పైకి ఎదిగి పోప్‌ను ఎలెక్ట్ చేసే కార్డినల్స్‌లో భాగస్వామి కావడం మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. గత సంవత్సరం ఇక్కడ నేను పార్టిసిపేట్ అయినప్పుడు వారు బిషప్ గా ఉండేవారు. ఇప్పుడు వారు ప్రపంచంలోనే ఉన్నతమైనస్థాయికి ఎదగడం చాలాచాలా మనందరికీ గర్వకారణం. మనందరి, మన రాష్ట్రం, మన భారతదేశం తరఫున వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను అని కేసీఆర్ తెలిపారు.

## భారత్‌లోకి కరోనా కొత్త వేరియంట్ బిఎఫ్ 7

(మొదటి పేజీ తరువాయి)

**విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రయాణికులకు కొవిడ్ పరీక్షలు**

విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రయాణికులకు కొవిడ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇవాళ్టి నుంచి ర్యాండమ్‌గా కొవిడ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుదల నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్రం ఇవాళ పరిస్థితిపై ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించింది. సమావేశం అనంతరం పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. చైనా సహా వివిధ దేశాల నుంచి వచ్చే అంతర్జాతీయ ప్రయాణీలకు ర్యాండమ్‌గా నమూనాలను సేకరించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం చైనాలో కరోనా కేసుల సునామీకి ప్రధాన కారణం బీఎఫ్.7 ఒమిక్రాన్ సబ్ వేరియంటే ప్రధాన కారణమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లో ఇప్పటి వరకు మూడు కేసులు నమోదయ్యాయి. అక్టోబర్‌లో గుజరాత్‌లో గుర్తించగా.. ఇప్పటి వరకు గుజరాత్‌లో రెండు, ఒడిశాలో ఒకే కేసు నమోదైంది. వేరియంట్‌కు ఇంక్యుబెషన్ చాలా తక్కువ అని అధికారులు తెలిపారు. అమెరికా, బ్రిటన్, బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, డెన్మార్క్‌లోనూ కేసులు నమోదయ్యాయి. అయితే, సమావేశం అనంతరం ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ కొవిడ్ ముప్పు ఇంకా ముగియలేదని, అందరూ అలెర్ట్‌గా ఉండాలన్నారు. నిఘాను పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, సమావేశానికి హాజరైన నిపుణులు, సీరియర్ అధికారులు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ పరిస్థితులపై వివరించారన్నారు. దేశంలో అర్హ్వగత కలిగిన జనాభాలో 27-28శాతం మంది మాత్రమే కొవిడ్ బూస్టర్ డోస్ తీసుకున్నారని.. మిగితా వారంతా తీసుకోవాలని నీతి ఆయోగ్ సభ్యుడు (హెల్త్) డాక్టర్ వీకే పాల్ కోరారు. ప్రజలు రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని వీకే పాల్ విజ్ఞప్తి చేశారు.


## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు - మన బడి, మన బస్తి - మన బడి కార్యక్రమంలో భాగంగా కన్నేపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో డెబ్బై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న డైనింగ్ హాల్, అదనపు తరగతి గది, మేజర్ అండ్ మైనర్ రిపేర్స్, ఫ్లోరింగ్ రిపేర్, ఎలక్ట్రిసిటీ మరియు త్రాగునీటి సదుపాయాల పనులకు, మరియు జనకా పూర్ గ్రామంలో పది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డుకు, శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ టి, సత్యనారాయణ , ఎంపీటీసీ భారతి, సర్పంచ్ లు సురేఖ , అశోక్ గౌడ్, తిరుపతి , ఉప సర్పంచ్ వెంకటేష్, మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, సంజీవ్ , పాఠశాల చైర్మన్ సంతోష్ , తదితరులు పాల్గొన్నారు .

## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్**



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 21, ప్రదాపాలన :దేశాభివృద్ధి గ్రామాల అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందని, క్షేత్రస్థాయి అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వినూత్న రీతిలో జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సాంకేతికంగా ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉన్నప్పుడే గ్రామాలలో మరింత అభివృద్ధి జరుగుతుందని, అంతటి ప్రాముఖ్యత ఉన్న అధికారులు విధి నిర్వహణలో నిబద్ధత, పూర్తి స్థాయి నైపుణ్యత కలిగి ఉండాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో ప్రతి అంశంపై అవగాహ కలిగి ఉండాలని, ఈ క్రమంలోనే వారి నైపుణ్యాలను తెలుసుకునేందుకు ఈ క్విజ్ నిర్వహించడం జరిగిందని, అవసరమైతే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం వారు నిర్వహించే విధులు సహా పంచాయతీరాజ్ చట్టంపై మొత్తం 25 ప్రజలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని స్వయంగా రూపొందించి 20 నిమిషాల సమయంతో పంచాయతీ కార్యదర్శుల నైపుణ్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తూ క్విజ్ పోటీలు నిర్వహించడం రాష్ట్రంలోనే తొలిసారి. పంచాయతీ కార్యదర్శుల్లో నైపుణ్యాన్ని పెంచే దిశగా వినూత్నంగా ఆలోచించిన అడిషనల్ కలెక్టర్ నిర్ణయం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# హిజాబ్ నుంచి హలాల్ వరకు

బెంగళూరు, డిసెంబర్ 21,:కర్ణాటకలో మొదలైన 'హిజాబ్' వివాదం దేశవ్యాప్తంగా ఎంత దుమారం రేపిందో.. మనం చూశాం. తాజాగా అదే రాష్ట్రంలో మరో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అదే 'హలాల్'. అసలు ఈ 'హలాల్' మాంసంపై నిషేధం విధించేందుకు భాజపా ఎందుకు ప్రయత్నిస్తోంది? అసలు హలాల్ అంటే అర్థమేంటి? హలాల్ మాంసం తింటే తప్పేంటి? వీటన్నింటి గురించి తెలుసుకుందాంహలాల్ అనే పదం.. అరబ్బీ నుంచి వచ్చింది. హలాల్ అంటే ధర్మబద్ధమైనది లేదా అనుమతించదగినదని అర్థం. ప్రపంచంలోని దాదాపు ముస్లింలు అంతా ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తారు. ఈ హలాల్ ఆహార పదార్థాల వాణిజ్య మార్కెట్టు ప్రపంచవ్యాప్తంగా 580 బిలియన్ అమెరికన్ డాలర్లు ఉందని అంచనా. హలాల్‌కు వ్యతిరేక పదం హరామ్. దీనికి నిషేధించినది, అధర్మమైనది, అనైతికమైనది అని అర్థం ఉంది. ఆహార పదార్థాలకు "హలాల్ సర్టిఫికేట్" ఇచ్చే సంప్రదాయం ముస్లింలలో ఉంది. జంతువుల మాంసాలను, హలాల్ చేసిన తరువాత మాత్రమే తినాలని వారు నమ్ముతారు. హలాల్ అనేది జంతువును వధించేందుకు వాడే ఓ పద్ధతి. ఇందులో మొదట జంతువుల మెడ దగ్గర నరాన్ని కోసి రక్తం బయటకు వచ్చేలా చూస్తారు. ఆ రక్తం జంతువు శరీరంలోనే ఉండిపోతే.. దాన్ని తినడంతో మనకు జబ్బులు వస్తాయని మహమ్మద్ ప్రవక్త చెప్పారు. రక్తం మొత్తం బయటకు వెళ్లిపోతే, ఆ మాంసాన్ని తిన్న తర్వాత మనకు ఏమీ కాదని వారు నమ్ముతారు. ఈ పద్ధతిని జబీహా అని పిలుస్తారు. హలాల్ కోసం మొదట జంతువును నేలపై పడుకోబెడతారు. "బిస్మిల్లాహి అల్లాహు అక్బర్" అని చెబుతూ జబీహా చేస్తారు. తల నుంచి శరీరం వేరుకాకుండా జాగ్రత్త పడుతూ మెడ దగ్గర కోస్తారు. అలా రక్తాన్ని బయటకు తీసేస్తారు. ఈ మొత్తం విధానాన్ని హలాల్ అని పిలుస్తారు. ముస్లిం మతం విశ్వాసాల ప్రకారం.. హలాల్ మాంసం తప్ప మరే ఇతర పద్ధతిలో వధించిన జంతువు మాంసాన్ని వాళ్లు తినరు. ఇక ఝట్కా పద్ధతి రెండోది. ఈ విధానంలో జంతువు తల, మొండాన్ని వేరు చేస్తారు. ఇలా చేయడం ద్వారా వాటికి ఎక్కువ నొప్పి లేకుండా సులభంగా ప్రాణం పోతుంది. ఇప్పటివరకు దీనిపై పెద్దగా అభ్యంతరాలు లేకపోయినా.. తాజాగా కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హలాల్ మాంసానికి వ్యతిరేకంగా బిల్లు తీసుకురావడానికి సిద్ధమవుతోంది. డిసెంబర్ 19 నుంచి మొదలైన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రతిపాదించాలని యోచిస్తోంది. ఈ బిల్లు ద్వారా హలాల్ మాంసాన్ని నిషేధిస్తామని చెబుతోంది. దేశంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కాకుండా మరే ఇతర సంస్థకు 'ఫుడ్ సర్టిఫికేషన్' ఇచ్చేందుకు హక్కు లేకుండా చర్యలు తీసుకోవాలని భాజపా ఎమ్మెల్యే ఎన్. రవికుమార్ డిమాండ్ చేస్తున్నారు. హలాల్ అంశంపై అసెంబ్లీలో ఆయనే ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అయితే ఈ అంశంపై అసెంబ్లీలో భాజపా, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. గత సెషన్‌లో యాంటీ కన్వర్షన్ బిల్‌పై కాంగ్రెస్ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. ఇప్పుడు కూడా అదే వేడి కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికలు వచ్చే లోపు యాంటీ హలాల్ చట్టాన్ని తీసుకురావాలని కర్ణాటక ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా హిందువుల ఓట్లను కొల్లగొట్టాలని భాజపా ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కర్ణాటకలో ఉగాది పండుగ సమయంలోనే హలాల్ మాంసంపై వివాదం మొదలైంది. హిందూ జాగృతి సమితి, శ్రీరామ సేన, భజరంగ్ దళ్ సహా పలు హిందూ సంస్థలు వీధుల్లోకి వచ్చి అప్పుడు నిరసన వ్యక్తం చేశాయి. ఇప్పటికే హిజాబ్ వివాదం.. దేశవ్యాప్తంగా ఎంత దుమారం రేపిందో అందరూ చూశారు. ఇక ఈ హలాల్ వివాదం కారణంగా ఏం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది.

# కళాశాల భవన నిర్మాణం త్వరలో ప్రారంభం

**తాండూరు జూనియర్ కళాశాలకు రూ. 2 కోట్లు**
**ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చొరవతో మహర్దశ**



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజా పాలన : జూనియర్ కళాశాల భవనం త్వరలో నిర్మాణ పనులు కొనసాగనున్నాయని తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ కాలేజీలో కొత్త బిల్డింగ్ నిర్మాణానికి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి సహకారం, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చొరవతో కళాశాలకు రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు తెలంగాణ ఇంటర్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాండూరులో నిజాం కాలంలో కట్టిన ప్రభుత్వ కళాశాలలో గత కొన్నేళ్ల నుంచీ సమస్యలు తిష్టవేశాయి. కొన్ని నెలల క్రితం కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి విద్యార్థుల ద్వారా సమస్యలు తెలుసుకున్నారు. అదేసమయంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి దృష్టికి కళాశాల సమస్యలను తీసుకెళ్లారు. ఇందుకు మంత్రి స్పందించి పరిష్కారానికి భరోసా అందించారు. తాజాగా ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ. 2 కోట్లు మంజూరు చేసింది. ఇంటర్ బోర్డు ద్వారా ఈ నిధులను ఖర్చుచేయాలని ఉత్తర్వులలో స్పష్టం చేసింది. ఈ నిధులతో కళాశాలలో అదనపు గదులు, ప్రహరీ, మరుగుదొడ్లు నిర్మించాలని ప్రతిపాదనలు సూచించింది. దశాబ్దాలుగా కొత్త భవనం కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు, ప్రజల ఆకాంక్ష ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చొరవతో తీరింది. ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు మంత్రి సబితా రెడ్డితో పాటు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు తెలంగాణలోనే 2400 మందితో అత్యధిక విద్యార్థులను కలిగిన కళాశాలగా తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గుర్తింపు పొందడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సారపాక సెయింట్ థెరీసాహైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**నిర్వహించిన హై స్కూల్ మేనేజర్ సిహెచ్ సతీష్**




బూర్గంపాడు (ప్రజాపాలన.)డిసెంబర్ 21బూర్గంపాడు మండల పరిధిలోని సారపాకలో గల సెయింట్ థెరిసా హైస్కూల్లో బుధవారం సెమీ క్రిస్టమస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సెయింట్ థెరిసా హైస్కూల్ మేనేజర్ ఫాదర్ సిహెచ్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఫాదర్ సిహెచ్ సతీష్ కుమార్ మాట్లాడుతూ లోకరక్షకుడు క్రీస్తు యేసు చూపిన ప్రేమను పంచాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించే గుణాన్ని, ఇతరులను క్షమించే గుణాన్ని క్రీస్తు ద్వారా అలవర్చుకోవాలన్నారు. విశ్వ వ్యాప్తంగా డిసెంబరులో జరిగే క్రిస్మస్ వేడుకల ద్వారా క్రీస్తు సువార్తను ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక గీతాలను ఆలపించారు. దేశాన్ని పరిపాలించే పాలకుల కోసం, రాష్ట్రాలను పరిపాలించే పాలకుల కోసం అధికారుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ క్రమంలో హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల ప్రాంగణంలో క్రీస్తు జననానికి సంబంధించిన పశువుల పాక ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. అదేవిధంగా క్రిస్మస్ తాత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అజయ్ కుమార్, సిస్టర్ సుమ, హైస్కూల్ హెడ్మాస్టర్ మహమ్మద్ సులేమాన్, ఉపాధ్యాయులు ప్రవీణ్ బాబు, ఇసంపల్లి నరహరి, నాగలక్ష్మి, రమాదేవి, సుభద్ర, సంధ్య, హన్నా మేరీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజున దేవాలయ అభివృద్ధికి లక్ష విరాళం



చేవెళ్ల,డిసెంబర్21. (ప్రజాపాలన ):చేవెళ్ల గ్రామపంచాయతీసభ్యురాలు యాదమ్మ నర్సింహ రెడ్డి గార్ల మనుమడు కావడి రియన్ష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం రూ. 1లక్ష విరాళాన్ని దేవస్థానం ధర్మకర్త శ్రీపాదు పంతులుకు అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా దేవాలయం అభివృద్ధి కోసం మంచి కార్యక్రమం చేపట్టిన రియన్స్ రెడ్డికి స్వామి వారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని పది కాలాలపాటు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని పూజారులు దీవించారు. అలాగే ప్రతి ఒక్కరు దేవాలయం అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# గుర్రంపోడు మండలం మోసంగి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



హైదరాబాద్ 21 డిసెంబర్ ప్రజాపాలన:గుర్రంపోడు మండలం మోసంగి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య ఆవిష్కరించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం గుర్రంపోడు మండలం మోసంగి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఈరోజు జరిగినది. మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు మాల మధుబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య నాగార్జున సాగర్ శాసన సభ్యులు నోముల భగత్ తో కలిసి అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని అయన ఆశయాలకు అనుగుణంగా నేటి తరం యువత ముందుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే శ్రీధర్ రాష్ట్ర కార్యదర్శి సామ వెంకట రాములు ప్రధాన కార్యదర్శి చింతపల్లి బిక్షమయ్య నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు అన్ని మల్ల సంజీవ మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు చింతమల్ల పాండురంగయ్య నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు లకుమాల లింగయ్య సీనియర్ జర్నలిస్టు బొబ్బిని సైదయ్య నాగార్జునసాగర్ ఉపాధ్యక్షులు కాశమల్ల నరేష్ గుర్రంపూడ్ మండల అధ్యక్షులు వల్కి మల్లేష్ నిడమనూరు మండల అధ్యక్షులు చింతమల్ల వెంకన్న హాలియామండల అధ్యక్షులు బూరుగు వెంకటేశ్వర్లు నిడమనూరు మండల ప్రధాన కార్యదర్శి బండారి రామాంజనేయులు కోశాధికారి నాగటి సృజన్ తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు జంగాల వీరేందర్ టిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అల్లంపల్లి నరేష్ ఉపాధ్యక్షులు ఆదిమల్ల భాస్కర్ టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు నూనెఉపేందర్ సీనియర్ నాయకులు రాయల వెంకన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు సల్వాది గోవింద్ కట్ట నరేష్ కట్ట రామంజి బూర్గు గోవర్ధన్ గుర్రంపోడి యువజన విభాగం అధ్యక్షులు సల్వాజి రజనీకాంత్ వెంకన్నగారు శ్రీనివాస్ బిక్షమయ్య వెంకన్న మారయ్య పెంటయ్య వద్దిపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కెరెల్లి గ్రామ అభివృద్ధి పరిశీలన

**డిపిఓ తరుణ్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజా పాలన : హరితహారం పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ అన్నారు. బుధవారం ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, ఎంపీవో గ్రామ సర్పంచ్ కొత్తకాపు నరసింహ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రేవణ్ కుమార్ గౌడ్ తో కలిసి పల్లె ప్రగతిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు, రికార్డులు, పారిశుద్ధ్యం, పల్లె ప్రకృతి వనాలు, కంపోస్టు షెడ్లు పరిశీలించి సంబంధిత కార్యదర్శి రేవణ్ కుమార్ గౌడ్ కు తగు సూచనలు చేశారు. హరితహారం మొక్కలను పరిశీలించి ఖాళీగా ఉన్న స్థలాలలో మళ్లీ మొక్కలు పెట్టాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని స్పష్టం చేశారు. పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం చాలా అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు



బెల్లంపల్లి డిసెంబరు 21 ప్రజా పాలన ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, బిజెపి, కాంగ్రెస్, పార్టీల నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. బుధవారం నాడు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి కండువాలు వేసి ఆహ్వానించారు, అనంతరం ఆయన మాట్లాడారు,తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, నియోజకవర్గంలోని తాండూర్ మండల బిజెపి, అధ్యక్షురాలు సంఘర్షిత శీతాల్ , మహిళా మోర్చా కార్యదర్శి కొప్పుల రవళి, బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన, కంది రాజేశ్వరరావు , చీటీ పోషం , నయీమ్ , హాజీ , సరళ, ఫాజీమా , కల్పన , తదితరులు సుమారు నలభై మంది నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ , కాసర్ల యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వైఎస్సార్ టిపి జిల్లా అధికార ప్రతినిధి కావలి వసంత్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజా పాలన : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామని వైఎస్సార్ టిపి జిల్లా అధికార ప్రతినిధి కావలి వసంత్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో వైఎస్ఆర్ టిడిపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాభివందనాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టిపి జిల్లా అధికార ప్రతినిధి వసంత్ కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో వైఎస్సార్ పిపి జెండా ఎగురవేసే సమయం ఆసన్నమైందని తెలిపారు. రాబోవు రోజుల్లో గడపగడపకు వైఎస్సార్ టిపి జెండా రెపరెపలాడనున్నదని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న.... అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు..



అశ్వాపురం (ప్రజా పాలన.): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొండికుంట గ్రామంలో దారపు శ్రీనివాస్ యాదవ్బిసునీత కుమార్తె శృతిక ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన...అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు"ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మండల బిఆర్ఎస్ పార్టీ మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు జలే రామకృష్ణారెడ్డి,శాలమల శివారెడ్డి,కడారి వేణు,రవి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## పిల్ల తల్లుల కోసం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ



బూర్గంపాడు ( ప్రజా పాలన.): కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది., ఈ కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లప్రారంభోత్సవ కార్యక్రమానికి బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఏఎన్ఎం లకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోరం పల్లి బంజర్ డాక్టర్ స్పందన ,బంజర సర్పంచ్ దివ్యశ్రీ ఇతర డాక్టర్లు, నర్సులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 22, డిసెంబరు 2022


## అవినీతి పాలనకు 'బంగారు' పూత

తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పడగానే, అత్యంత సంతోషించినవారిలో నేను కూడా ఉన్నాను. అనేక పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో పాలుపంచుకున్న నేను పేదరికంలేని తెలంగాణను చూడగలనని అమాయకంగా నమ్మిన. నాలాగే లక్షలమంది కోట్ల మంది తెలంగాణ వాసులు నమ్మిన్రు. ఒక ఐఏఎస్ ఆఫీసరుగా తెలంగాణ ప్రభుత్వ పనితీరును, ముఖ్యమంత్రి, కేటీఆర్, ఇతర మంత్రుల పనితీరును దగ్గర నుంచి పరిశీలించిన తర్వాత అర్థమయ్యింది, ఇది దొరల పరిపాలనే అని. బంగారం లేదు, ఇత్తడి లేదు... ఉత్త దోపిడి పాలన అని. తెలంగాణ వద్దన్న అవినీతి రాజకీయ నాయకులను దగ్గరకి తీసుకొని మంత్రి పదవులు ఇచ్చినపుడే అనుకున్న, ఈయన రాజకీయ చాణక్యుడు... ఎట్లైన చేసి ఆయన, ఆయన కొడుకు, ఆయన మనుమడు పరిపాలన మాత్రమే ఉండేటట్లు ప్రణాళిక చేసుకుంటున్నాడు అని.మన దేశంలో మొదటినుండి ఇలాంటి స్వార్ధపర అవినీతి రాజకీయమే రాజ్యం ఏలుతున్నది. ఈ మధ్యకాలంలో దీనిని ఒక వృత్తిలా చేసిన్రు. దీన్ని మన దొరలు దేశం మొత్తం నేర్చుకునేట్లుగా చేసి రాష్ట్రం, దేశం ఇంక ఎందుకు పనికిరాకుండా నాశనం చేసిన విధానం మనం చూస్తున్నం. నిజానికి కెసిఆర్ ఉద్యమం నుండి అధికారంలోకి వచ్చిన సందర్భంలో అవినీతి లేకుండా ఒక మంచి పరిపాలన ఇచ్చి ఉంటే తెలంగాణ జాతిపిత అయివుండేవాడు. సంతోషంగా ఆయన కుటుంబానికి కొన్ని దశాబ్దాలు అధికారాన్ని తెలంగాణ ప్రజలు కట్టబెట్టేవారు. దురదృష్టవశాత్తు కెసిఆర్ పదేపదే అధికారంలోకి రావడానికి అవినీతి మార్గం ఎంచుకున్నాడు. అందుకే పెద్ద పెద్ద ప్రాజెక్టులు తీసుకున్నాడు. అందులో ప్రధానమైనవి కాళేశ్వరం ఎత్తిపోతల (తిప్పిపోతలా!), పాలమూరు ఎత్తిపోతల, మిషన్ భగీరథ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టులు, సెక్రటరియేట్ భవనాలు, పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ భవనం, ఇంకా బొచ్చెడు ఫ్లై ఓవర్లు, రహదార్ల ప్రాజెక్టులు, తాజాగా ఎయిర్‌పోర్టుకు మెట్రో ప్రాజెక్టు. తెలంగాణ ఏర్పడక ముందు ఎంఎల్ఎల, కార్పొరేటర్ల కమిషన్ ఐదు శాతం ఉంటే మన సార్లు దీన్ని తెలంగాణలో 10 నుండి 15శాతం చేసింద్రు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు 36 వేల కోట్ల అంచనాతో మొదలై లక్ష కోట్లకు పోయింది. తీరాచూస్తే ఈ ప్రాజెక్టు చారాణ కోడికి బారాణా మసాలా చందంగా తయారైంది. ఈ ప్రాజెక్టుకు చేసిన అప్పులమీద మిత్తిలను, ప్రతిపంటకు ఎత్తిపోతలకు అయ్యే కరెంటు ఖర్చును లెక్క వేస్తే ఎకరా వరిపంటకు లక్ష ఖర్చు వస్తుందట. మరి ఎకరం మీద రైతు ఎంత కష్టపడ్డా ఖర్చులు పోను 20 వేల రూపాయలు కూడా మిగలవు. ఇపుడు ఇది సరిపోలేదని మూడవ టిఎంసి ప్రాజెక్టు అని, ఇంకో 40 వేల కోట్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిండు. ప్రపంచంలో నాకు తెలిసి ఇంత పెద్ద వ్యర్థ నీటిపారుదల ప్రాజెక్టు ఏ దేశం చేపట్టలేదు. ఇది ఒక తెల్ల ఏనుగు. ఎప్పటికయినా దీన్ని మూసెయ్యాల్సిందే. మరి ఎందుకు కట్టినట్టు. కమీషన్ల కక్కుర్తి కాదా? ఇంకో అరవై సంవత్సరాలు పనిచేసే సచివాలయ భవనాలను కూలగొట్టి వెయ్యి కోట్లు పెట్టి కొత్త సచివాలయం కట్టిస్తుండు. రైతు కాని రైతులకు (మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఎంపిలకు, అమెరికాలో ఉంటున్న ధనవంతులకు, ఐఎఎస్/ఐపిఎస్ ఆఫీసర్లకు, సినిమా హీరోలకు, ఎంఎల్ఎలకు, బడా సంపన్న వర్గాలకు) రైతుబంధు పేరున ప్రతి సంవత్సరం వందలకోట్ల రూపాయలు ధారపోస్తున్నాడు. ఇంకా బడా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, భూముల వ్యవహారంలో కమీషన్లు. క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్సిలు, కార్పొరేటర్లు చేసే ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, లాండ్ మాఫియా, ప్రైవేట్ విద్యా మాఫియా, ప్రైవేటు వైద్య మాఫియా, లిక్కర్ మాఫియా, సెటిల్‌మెంట్ల మాఫియాలు లెక్కలేనన్ని. ప్రతి సంవత్సరం మనకు కనపడే రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్ కాకుండా ఇంకో రెండున్నర లక్షల కోట్ల కనపడని అవినీతి మన రాష్ట్రంలో జరుగుతోంది పైన చెప్పిన మాఫియాల ద్వారా.ఒక్కొక్క శాఖలో ఒక్కొక్క రకమైన దందాలు ఉంటాయి. ఈ దందాలను నడిపించడానికి మన సారు ఎన్నుకున్న ఉపాయం ఏందంటే వాళ్ళ కులం అధికార్లను, వాళ్ళకు రాజకీయ అవసరం ఉన్న ఇంకో కులం అధికార్లను ఐఎఎస్ అధికార్ల పోస్టులలో పెట్టడం. వాళ్ళు చిన్న పోస్టులలో ఉన్నా, రిటైర్మెంట్ అయినా కూడా రూల్స్‌కు విరుద్ధంగా వాళ్ళను అట్లాగే ఎన్ని సంవత్సరాలయినా ఐఎఎస్ పోస్టులల్ల కొనసాగించడం. వీళ్ళు అవినీతి చేయకపోతే వీళ్ళకు ఇన్నిన్ని ఫామ్ హౌస్‌లు, దుబాయిలో 100 కోట్ల అపార్ట్మెంట్లు, వేరే పార్టీల ఎంఎల్ఎలను కొనుడు, మీడియాలను కొనుడు, ఎన్నికలలో ఒక్కొక్క ఓటుకు 5000 నుండి 6000 రూపాయల పంచుడు మొదలైనవి ఎట్లా వస్తాయి?అవినీతి గురించి మనం బహిరంగంగా మాట్లాడుకోకపోతే అంతా సవ్యంగా ఉంది అనిపిస్తుంది. రాష్ట్రం, దేశం అభివృద్ధి కాకపోవడానికి ప్రధాన కారణం అవినీతే. రాష్ట్రంలో మనసార్లు చేసే అవినీతి ఇట్లా వుంటే దేశస్థాయిలో నూడో దేశభక్తులు మతం పేరుతో రాజకీయాలు చేస్తూ అధికారాన్ని చేజిక్కుంచుకుంటూ వాళ్ళు చేసే ఇంకొకరకం అవినీతి దీనికంటే ఎక్కువే. బిజెపి వచ్చిన గత ఎనిమిది సంవత్సరాలలో నష్టాల పేరిట బడా కార్పొరేట్లకు 10లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేసిన్రు. ఆ డబ్బు మనం బ్యాంకులలో దాచుకున్న పొదుపు డబ్బు. ఏ అవినీతి లేకుండా సక్రమంగా, పారదర్శకంగా పరిపాలన చేస్తే మన పిల్లలందరికీ ఉచిత నాణ్యమైన విద్య, ఉద్యోగాలు, ప్రజానీకానికి నాణ్యమైన ఆరోగ్యసేవలు అందుతాయి. పైన చెప్పిన ప్రాజెక్టుల మీద ఖర్చుపెట్టిన వృధా డబ్బుతో గ్రామస్థాయిలో మండల స్థాయిలో అంతర్జాతీయ స్థాయి రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రమైన నీరు, జీవనోపాధులు, మంచి బడులు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, లైబ్రరీలు, ఆస్పత్రులు, రైతులకు గిడ్డంగులు అందుబాటులోకి వచ్చేవి. మోసాలు లేని వ్యవసాయ మార్కెట్లు వచ్చేవి. రైతుల ఆత్మహత్యలు ఉండేవి కావు. పేదరికం ఉండేది కాదు. దర్జాగా లంచాల అవసరం లేకుండా ప్రభుత్వ ఆఫీసులకు పోలీసు స్టేషన్‌లకు వెళ్ళి మనకు కావాల్సిన సేవలు పొందేవాళ్లం. పోలీసు వ్యవస్థ పూర్తిగా అవినీతి ప్రజాప్రతినిధుల చేతుల్లోకి పోవడానికి కూడా రాజకీయ అవినీతే కారణం.అవినీతిని అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం దగ్గర ఎలాంటి కార్యక్రమం లేదు. అవినీతిని నిర్మూలించాలనే ఆలోచన కూడా లేదు. ఎందుకంటే పాలకులే అందులో పూర్తిగా మునిగిపోయిన్రు. గత 8 సంవత్సరాలలో తెలంగాణాలో అవినీతికి పాల్పడిన ఒక అధికారి గాని, సర్పంచ్ గాని, ఎంఎల్ఏ గాని, ఉద్యోగి గాని జైలుకు పోలేదు. దీని అర్థం ఏంటో ప్రజలు ఆలోచించాలి. ఏ ప్రభుత్వ ఆఫీసుల్లో గాని, ఏ పోలీస్ స్టేషన్‌లో గాని పైరవీలు లేకుండ, అవినీతి లేకుండ పనులు అవుతున్నాయా? చివరిగా 90 శాతం ప్రజాప్రతినిధులు, బడా వ్యాపారులు, బడా కాంట్రాక్టర్లు, పోలీసులు, కార్పొరేట్లు, బ్యూరోక్రసి, మీడియాల మధ్యన ఉన్న అక్రమ బంధం రోజురోజుకు బలపడి అవినీతి విశృంఖలంగా పెరిగి సమాజం ఛిన్నాభిన్నమవుతున్నది. ప్రజలు బాధపడుతున్నారు.

# చట్టుబండలైన చదువుల నాణ్యత


రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి దయనీయంగా తయారయ్యింది. ప్రభుత్వ పని తీరుకు తగ్గట్లుగానే చదువుల నాణ్యతా నేల బారుగా మారింది. విద్యారంగానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో విద్యార్థులను సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కనీస సౌకర్యాలు లేక కునారిల్లుతున్నాయి. కొన్ని గ్రామాల్లో శిథిలమైన పాఠశాలల్లో విద్యను బోధిస్తున్నారు. నాడు-నేడు కింద దళితవాడల్లో నూతన పాఠశాలల భవన నిర్మాణాలు కేవలం కాగితాలకే పరిమితం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక స్తోమత లేని తల్లితండ్రులు తమ పిల్లల విషయంలో పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల పైనే ఆధారపడి ఉన్నారు. తాగు నీటి సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్ల సమస్య, క్రీడా ప్రాంగణాలకు స్థలం కొరత, ప్రహరీలు లేక భద్రతా సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఏది ఏమైనా విద్యా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోంది. ఈ ఏడాది దాదాపు 3.5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో పాఠశాలలను మూసివేసి విద్యార్థులను రోడ్డున పడేసిన జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను సర్వనాశనం చేసింది.ప్రతీ ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తామని 2018లో శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస పాదయాత్రలో జగన్రెడ్డి హామీ ఇచ్చారు. నేడు అందుకు విరుద్ధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలను అమలుచేస్తున్నారు. 2018-19లో ఏపీ నాణ్యమైన విద్యలో 3వ స్థానంలో ఉంటే, నేడు 19వ స్థానానికి దిగజార్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించటం చేతగాక నేడు కమీషన్ల కోసం బైజూస్ విద్యావిధానం అమలు చేసేందుకు సిద్ధపడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నప్పటికీ ఇంతవరకు ఒక్క డీఎస్సీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదు. దీని కోసం లక్షలాది మంది వేచిచూస్తున్నారు. పాఠశాలల విలీనం వల్ల 24 వేల ఉపాధ్యాయ పోస్టులు తగ్గిపోయే ప్రమాదముంది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, చేపట్టడం సమర్థనీయం కాదు. ఏయేటికాయేడు విద్యా వ్యవస్థ ప్రథమ స్థాయిలో ఉండాల్సింది పోయి ప్రభుత్వం చేతగానితనంతో అథమ స్థాయికి చేరుకుంటోంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 3,46,777 డిగ్రీ సీట్లకు గాను 2,05,299 సీట్లు అంటే 40.59 శాతం సీట్లే భర్తీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో 67 శాతంతో దేశంలో 36 రాష్ట్రాల్లో (కేంద్రపాలిత ప్రాంతాలు కలుపుకొని) 31వ స్థానంలో ఉండటం సిగ్గుచేటు. ప్రభుత్వ కార్యక్రమాలకు విద్యా సంస్థల బస్సులు దౌర్జన్యంగా లాక్కొంటూ, విద్యాలయాలకు సెలవులిస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారు.నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో టీడీపీ హయాంలో 3వ స్థానంలో ఉంటే దానిని నేడు 19వ స్థానానికి దిగజార్చారు. రాష్ట్రవ్యాప్తంగా 1160 ప్రభుత్వ పాఠశాలల స్థలాల్లో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం సమంజసం కాదని గతంలో హైకోర్టు చెప్పినా పట్టించుకోలేదు. ఆంగ్లం మోజులో మాతృభాషకు తూట్లు పొడుస్తున్నారు, స్టేట్ సిలబస్ కాకుండా సీబీఎస్సీ అమలు చేస్తూ రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. విశ్వవిద్యాలయాల వీసీ పదవులను ఒకే వర్గానికి చెందిన వారికి కేటాయించి విద్యాలయాలను అధికారపక్షం కార్యాలయాలుగా మార్చారు. కరోనా సమయంలో దేశమంతా పరీక్షలు రద్దు చేస్తే ప్రభుత్వం మాత్రం మొండిగా నిర్వహించబోయి విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడబోతే సుప్రీంకోర్టు వాతలు పెడితే గాని వెనక్కి తగ్గలేదు.జూన్ 10, 2022న డిల్లీలో జరిగిన సమావేశం మినిట్స్ చూస్తే ప్రభుత్వ బండారం బయటపడుతుంది. ప్రతి ఏడాది సర్వశిక్ష అభియాన్ నుంచి రాష్ట్రానికి నిధులు విడుదల చేసే సమయంలో ఆయా రాష్ట్రాలలో విద్యా వ్యవస్థ ఎలా ఉందో రాష్ట్రానికి తెలియజేస్తారు. నేడు రాష్ట్రంలోని పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ 2లక్షల 80వేలకు తగ్గిపోయిందని మినిట్స్లో ఇచ్చారు. కేంద్రం చెబుతున్న దాని ప్రకారం 10వ తరగతిలో 31.3 శాతం డ్రాప్ అవుట్ రేటు ఉంది.. 2021 సెకండరీ లెవల్లో యాన్యువల్ డ్రాప్ అవుట్లు 16.7 శాతంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డ్రాప్ అవుట్ రేట్లు తగ్గించాలని కేంద్రం చెబుతోంది. అదే విధంగా ఒక తరగతి నుంచి మరొక తరగతికి వెళ్లే ట్రాన్సిషన్ రేటు చాలా తక్కువగా ఉంది. విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి చాలా తేడాగా ఉంది. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 11,888 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం దాదాపు 50,896 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో ఎటువంటి ఉపాధ్యాయ నియామకాలు జరపకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కేంద్రం చెప్పింది. దీనికేం సమాధానం చెబుతారు? ఉపాధ్యాయ నియామకాలు జరపకపోవడం వలన ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగిపోయింది.మానవ వనరులపైన పెట్టే ఖర్చు పెరుగుదలను మానుకోవాలని, అంతేకాకుండా భవిష్యత్ నియామకాలను తగ్గించుకోవాలని ప్రపంచ బ్యాంక్ విధించిన షరతుకు నిస్సిగ్గుగా అంగీకరించారు. అంటే ఉపాధ్యాయ నియామకాలు జరపకుండా ప్రపంచ బ్యాంకు నుంచి రూ.2వేల కోట్లు ఋణం తీసుకోవడానికి బ్యాంక్ పెట్టిన షరతుకు అంగీకరించారు. ఈ గెజిట్ను జారీ చేసిన అధికారే ఇందులో ఎటువంటి షరతులు లేవని బుకాయించడం హేయం. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తానన్న హామీని తుంగలో తొక్కి లక్షలాది నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం ద్రోహం చేసింది. విలీనం పేరుతో స్కూల్స్ తగ్గించేసి, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా ఉన్న టీచర్లతోనే సరిపెడుతూ అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. కేంద్రం పాఠశాలల మెయింటెనెన్స్ కోసం గత ఏడాది రూ.122 కోట్ల నిధులు ఇస్తే వాటిని దారి మళ్లించింది.విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఎగ్గొట్టి అమ్మ ఒడి పేరుతో 84 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తూ నమ్మకద్రోహం చేశారు. అమ్మ ఒడికి రూ.15వేలు నుంచి రూ.13వేలకు కుదించారు. అమ్మ ఒడికి ఖర్చు చేసింది రూ.19,617 కోట్లు మాత్రమే, కాని నాన్న బుడ్డి ద్వారా రూ.66,423 కోట్లు దోచారు. విదేశీ విద్యను నిర్వీర్యం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో 4,528 మంది విద్యార్థులకు విదేశీ విద్యకు రూ.378కోట్ల ఆర్థిక సాయం అందిస్తే, వైసీపీ ప్రభుత్వం ఒక్క విద్యార్థికి సాయం అందించలేదు. పైపెచ్చు గతంలో వెళ్లిన విద్యార్థులకు నిధులు విడుదల చేయకుండా ముప్పు తిప్పలు పెట్టారు. ఎయిడెడ్ విద్యాసంస్థల పరిధిలోని ఆస్తులు, భూములను స్వాధీనం చేసుకొని, 90శాతం మంది బడుగు, బలహీనవర్గాల విద్యార్థులను రోడ్డున పడేయడానికి సిద్ధమయ్యారు. నాడు-నేడు పథకం రంగులు మార్చి దోచుకుంటున్నారు. కేంద్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన నేషనల్ అఛీవ్మెంట్ సర్వే 2021 రిపోర్టు ప్రకారం ప్రభుత్వం నాడు-నేడు పేరుతో చేస్తున్న మోసకారి విధానం బట్టబయలయ్యింది.కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతంతో ఖర్చుతో ఇచ్చే ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, నోట్బుక్స్‌ను అవినీతికి పాల్పడ్డారు. 2021-22 ఏడాదిలో స్కూల్ బ్యాగ్ పంపిణీలోను రూ.18 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఫీజ్ రీయింబర్స్మెంట్ను విద్యా దీవెన పేరుతో పక్కదారి పట్టించారు. టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇవ్వగా, వైసీపీ ప్రభుత్వం దానిని 10 లక్షల మంది విద్యార్థులకు కుదించింది. పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ను రద్దు చేసి, వెనకబడిన వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేశారు. వసతి గృహాల్లోను విద్యార్థులకు కడుపునిండా అన్నం కూడా పెట్టలేని దీనస్థితిలో ప్రభుత్వం ఉంది. బిల్లులు చెల్లించకపోవడం వలన వేలాది మంది విద్యార్థులు పస్తులుంటున్నా ప్రభుత్వానికి మనస్సు కరగటం లేదు.



# హక్కులు కాజేస్తున్నారు, విద్వేషాలు రాజేస్తున్నారు!

వైసీపీ ఎంపీలు పార్లమెంటులో అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కేంద్ర మంత్రులు 'రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు - పోలవరానికి నిధులు ఇవ్వం' అని కచ్చితంగా చెప్పారు. అయినా ప్రశ్నలు వేసిన ఎంపీలు కనీసంగా కూడా తమ నిరసన తెలపలేకపోవటం చూస్తుంటే, ఇద్దరూ కలిపి రాష్ట్రాన్ని ముంచేయడానికి ఆడుతున్న నాటకంలా అనిపిస్తోంది.రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 90 ప్రకారం పోలవరం నిర్మాణ బాధ్యత మొత్తం కేంద్ర ప్రభుత్వానిదే. దీనిని జాతీయ ప్రాజెక్టుగా చట్టంలో పేర్కొని, ఇతర రాష్ట్రాల అభ్యంతరాలు, పర్యావరణ అనుమతులతో సహా అన్ని చర్యలూ కేంద్రమే చేపట్టాలని, నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారం వంటివన్నీ కేంద్రమే చూసుకుంటుందని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే, గత ఎనిమిదేళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ చట్టానికి తూట్లు పొడుస్తూనే ఉంది. తమను గెలిపిస్తే వీటన్నింటినీ సరిచేస్తామని నమ్మబలికి, తీరా గెలిచిన తరువాత జగన్ సర్కారు ఆ పని చేయలేదు సరికదా, మరిన్ని హక్కులను తాకట్టు పెడుతోంది.పోలవరం మొత్తం నిర్మాణానికి రూ.55,548 కోట్లు ఖర్చవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తన అంచనాలను కేంద్రానికి పంపింది. అయితే, కేంద్ర ప్రభుత్వం అన్ని నిధులు ఇచ్చేది లేదని, ఇప్పటికి రూ.13,226.04 కోట్లు ఇచ్చామని, ఇక చెల్లించవలసినది కేవలం రూ.2,441.86 కోట్లు మాత్రమేనని తెలిపింది. పునరావాసం, నష్టపరిహారం తన బాధ్యత కాదని, అడ్డగోలు వాదన చేస్తోంది. దీనిని ఖండించి, రాష్ట్ర హక్కులను కాపాడటంలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వంగా అగ్రభాగాన నిలబడవలసిన జగన్ ప్రభుత్వం ఆ పని చేయటం లేదు.ఇక వెనుకబడ్డ ఉత్తరాంధ్ర, రాయలసీమలకు చట్ట ప్రకారం వచ్చిన నిధులూ లేవు, సాధించిన అభివృద్ధీ లేదు. చట్టంలో పేర్కొన్న అనేక విద్యా సంస్థల నిర్మాణం ముందుకు సాగడం లేదు. అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనకాపల్లి జిల్లాలోని పెట్రోలియం యూనివర్సిటీల నిర్మాణాలు కాదు కదా, ప్రహరీ గోడలు కూడా నేటికీ కట్టలేదు. ఇక విజయనగరం జిల్లాలోని గిరిజన యూనివర్సిటీకి స్థల సేకరణ కూడా జరగలేదు. ఈ విద్యా సంస్థలన్నీ నేటికీ తాత్కాలిక భవనాల నుంచే నడుస్తున్నాయి. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటనలకే పరిమితమైంది తప్ప, నేటికీ ఆచరణ రూపం దాల్చలేదు. ఇది ఎప్పుడు ఏర్పాటు చేస్తామో కూడా చెప్పలేమని తాజాగా కేంద్ర రైల్వే మంత్రి పార్లమెంటు సాక్షిగానే సెలవిచ్చారు. కానీ, ఈ పేరు చెప్పి ఉన్న రైల్వే డివిజన్ను ఎత్తేయాలని మాత్రం నిర్ణయించింది. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజక్టుల సంగతే మరిచారు.చట్టంలోనే పేర్కొన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగ్గరాజుపట్నం పోర్టులను తాము నిర్మించలేమని మోదీ ప్రభుత్వం చేతులెత్తేసింది. ఎందుకు చేయరని, గట్టిగా నిలదీయవలసిన జగన్ ప్రభుత్వం, విచిత్రంగా తామే వాటిని నిర్మిస్తామని, జిందాల్ సంస్థతో కలిపి కడప ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించడానికి ముందుకుసాగుతోంది. ఈ పేరుతో భూములను, విలువైన ఖనిజాన్ని ప్రయివేటు సంస్థకు దారాదత్తం చేయడానికే ఈ తతంగమంతా. ఇక్కడ సహజంగానే ఒక సందేహం కలుగుతుంది. అదేమిటంటే ఒక ప్రయివేటు సంస్థకు సాధ్యమైనది, కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు సాధ్యం కాదని. విశాఖ మెట్రో రైల్ విషయంలోనూ జగన్ ప్రభుత్వం ఇలాగే చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించకపోతే తామే నిర్మిస్తామని ప్రకటించింది. ఇక్కడ కూడా ఆ పేరున విలువైన భూములను స్వాహా చేయడమే అసలు వ్యూహం. ఇక్కడ మరొక ఆసక్తికరమైన విషయమేమిటంటే, చట్టంలోని అంశాలన్నీ 2024లోగా పూర్తి చేయాలని అదే చట్టంలో పేర్కొన్నారు. అయితే, వీటిని ఆ సమయంలోగానే సమాధి చేసేస్తారా అనేటట్లే ఇరువురి వైఖరీ ఉంది. వీటన్నింటికి పరాకాష్టగా తాజాగా మరొకటి వెలుగులోనికి వచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంటును అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి వ్యతిరేకంగా కార్మికులు, రాష్ట్రంలోని వివిధ తరగతుల ప్రజానీకం పెద్దఎత్తున గత రెండేళ్లుగా పోరాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బయటకు ఏం చెబుతున్నా, లోపాయకారిగా కేంద్ర ప్రభుత్వానికి 'సై' అంటోందనే అనుమానాలు ముందు నుంచీ ఉన్నాయి. ఇప్పుడు అవి అనుమానాలు కాదు, వాస్తవాలే అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. స్టీల్ ప్లాంట్ వద్ద ఉన్న భూములలో నాలుగు వేల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. ప్రైవేటీకరణకు తన సహకారానికి ప్రతిఫలంగా ఈ భూబదలాయింపు అనే ఆరోపణలకు బలం చేకూర్చేలా, ఉక్కు శాఖ ఇటీవల నిర్వహిస్తున్న డ్యాష్ బోర్డు సమావేశాలకు సంబంధం లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి హాజరవుతున్నారు. ఈ విషయాలన్నీ పత్రికలలో బహిరంగంగా వచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుంచడానికి సాహసించడం లేదు. కొన్ని కార్పొరేటు కంపెనీలతో మోదీ సర్కార్ ప్రి బిడ్డింగ్ సంప్రదింపులు చేస్తున్నట్లు, రోడ్ షోలు, ఆస్తుల విలువ మదింపు వంటివి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గుట్టుగా జరిగిపోతున్నాయని తెలుస్తోంది.

## రెచ్చిపోతున్న డ్రగ్ మాఫియా



హైదరాబాద్, డిసెంబర్ 21, :నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హైదరాబాద్ లో డ్రగ్స్ దందాలు చేసేవారి మీద ఎక్కువ దృష్టి పెట్టినట్లు రాచకొండ సీపీ మహేష్ భగవత్ తెలిపారు. ఈ క్రమంలోనే భాగ్యనగరంలో పెద్ద ఎత్తున తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. ఇంటర్నేషనల్, ఇంటర్ స్టేట్ రెండు డ్రగ్ రాకెట్లను పట్టుకున్నట్లు వివరించారు. ఇంటర్నేషనల్ డ్రగ్ కేసులో ఒక నైజీరియన్ తో పాటు సాయి కృష్ణ అనే మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 30 గ్రాముల మెటాపెతమైన్ ను పట్టుకున్నట్లు వెల్లడించారు. నైజీరియన్ కి గతంలో నేర చరిత్ర ఉందని చెప్పుకొచ్చారు. 2017 లో పూణేలొ డ్రగ్స్ కేసులో ఏడాది పాటు జైలుకు వెళ్లినట్లు గుర్తించారు. ఒకొరో అనే మరో నైజీరియన్ పరారీలో ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే నైజీరియన్ వీసా గడువు ముగిసినప్పటికీ ఇక్కడే ఉన్నట్లు గుర్తించామన్నారు. ఎల్బీ నగర్ ఎస్ఓటీ టీమ్ నేరేడ్ మెట్ పోలీసులు కలిసి ఈ డ్రగ్ రాకెట్ పై దాడి చేశారు. గడిచిన కొద్ది రోజుల నుంచి మూడు కమిషనరేట్ల పరిధిలో రోజూ డ్రగ్ పెడలెర్స్ ను పట్టుకుంటున్నామని, వారి వద్ద నుంచి డ్రగ్స్ స్వాదీనం చేసుకున్నామని అధికారులు చెబుతున్నారు. మరో కేసులో ఐదుగురు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 45 గ్రాముల హెరాయిన్ ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు 35 లక్షల రూపాయలు. అలాగే ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రవీణ్ కుమార్. రాజస్థాన్ కి చెందిన నిందితులు ఇక్కడ నిర్మాణ పనుల్లో పని చేస్తున్నారు. మెల్లిగా డ్రగ్స్ సప్లై చేస్తూ అడ్డ దారిలో బాగా డబ్బులు సంపాదిస్తూన్నారు. ఇంటర్నేషనల్ మార్కెట్ లో హెరాయిన్ విలువ కిలో 5 కోట్ల పైనే ఉంటుందని మహేష్ భగవత్ తెలిపారు. డబ్బుకు ఆశపడి మన దేశంలోనూ చాలా మంది ఈ దందాకి పాల్పడుతునట్టు అధికారులు గుర్తించారు. చట్టాన్ని లెక్కచేయకుండా విచ్చల విడిగా ఈ డ్రగ్స్ ని సప్లై చేస్తున్నారని చెప్పారు. డ్రగ్స్ కేసుల్లో దొరికితే నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందని చెప్పారు. కాబట్టి యువత ఇలాంటి దందాలకు పాల్పడి జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. తెలిపారు. నిందితులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ జరిగేలా చూస్తామని వివరించారు.యువతను బానిసలుగా చేస్తూ వారి ద్వారా డ్రగ్స్ మాఫియా విస్తరింపచేస్తున్నారని రాచకొండ సీపీ మహేష్ భగవత్ తెలిపారు. ముఖ్యంగా బదులు, కళాశాలల్లో కూడా డ్రగ్స్ ఎంత ప్రమాదకరం అనే దానిపై కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో 60 శాతం యువతే ఉండడంతో ఇక్కడ డ్రగ్స్ మాఫియాను విస్తరించేందుకు అక్రమార్కులు అనేక ఎత్తులు వేస్తున్నారని తెలిపారు. కాబట్టి యువత తప్పుదు తోవలో పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీదే ఉందని.. వారు ఎప్పుడు, ఎక్కడికి వెళ్తున్నారో కన్నేసి ఉంచాలని సూచించారు.

## వాళ్ల అనైక్యతే... కమలానికి ప్లస్

హైదరాబాద్, డిసెంబర్ 21, :తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రత్యర్ధులపై ఫైట్ చేయాల్సిన నేతలు..తమ సొంత పార్టీ నేతలపైనే తిరుగుబాటు జెండా ఎగరవేస్తున్నారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో ఈ పరిస్తితి కనిపిస్తోంది. సొంత నేతలపైనే తిరగబడే పరిస్తితి కనిపిస్తోంది. మామూలుగా కాంగ్రెస్ పార్టీలో రచ్చ ఎప్పుడు నడుస్తూనే ఉంటుంది. ఆ పార్టీలోని నేతలు ఒకరినొకరు టార్గెట్ చేసుకుని విమర్శలు చేసుకుంటారు. ఈ మధ్య పదవుల పంపకాల విషయంలో పెద్ద రచ్చ అయింది.తమకు సరైన పదవులు ఇవ్వలేదని చెప్పి కొందరు సీనియర్లు రాజీనామాలు చేశారు..అసంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ నుంచి వచ్చిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని విమర్శలు చేశారు. దీంతో టీడీపీ నుంచి వచ్చిన నేతలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అయినా సరే సీనియర్ వర్గం?రేవంత్ వర్గంపై గుర్రుగానే ఉంది. ఇంకా వారు సెపరేట్ గా సమావేశమై..ఈ అంశాన్ని అధిష్టానం దగ్గరకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. అటు అధిష్టానం కూడా ఈ సమస్యలని పరిష్కరించాలని చూస్తుంది.ఇక కాంగ్రెస్ లో పరిస్తితి అలా ఉంటే?బీఆర్ఎస్‌లో ఓ రచ్చ నడుస్తోంది. మంత్రి మల్లారెడ్డి వైఖరికి నిరసనగా ఐదుగురు ఎమ్మెల్యేలు తిరుగుబాటు జెండా ఎగరవేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మాధవరం కృష్ణారావు, వివేకానంద్, భేతి సుభాష్ రెడ్డి, అరికెపూడి గాంధీలు సెపరేట్ గా సమావేశమై..మల్లారెడ్డి తీరుని బహిరంగంగానే విమర్శలు చేశారు. తనకు కావల్సిన వాళ్ళకే పదవులు ఇస్తున్నారని మండిపడ్డారు. దీనిపై బీఆర్ఎస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని చూస్తున్నారు.ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో జరుగుతున్న రచ్చ బీజేపీకి అడ్వాంటేజ్ గా మారింది. ఇప్పటికే అసంతృప్తిగా ఉన్న కొందరు కాంగ్రెస్ నేతలతో బీజేపీ టచ్ లో ఉంది. వారిని బీజేపీలోకి తీసుకురావడానికి చూస్తున్నారు. అటు బీఆర్ఎస్ అసంతృప్త ఎమ్మెల్యేల వెనుక ఎవరు ఉన్నారనేది క్లారిటీ లేదు. వారిపై కూడా బీజేపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అయితే కేసీఆర్‌కు చెప్పకుండా ఐదుగురు ఎమ్మెల్యేలు సెపరేట్ గా సమావేశం పెట్టుకునే వరకు వెళ్లారంటే దీని వెనుక ఏదో రాజకీయ కుట్ర ఉందని తెలుస్తోంది. మరి చివరికి ఏం జరుగుతుందో చూడాలి.

# డిగ్గీ ఎంట్రీతో కొలిక్కి వచ్చేనా..?

హైదరాబాద్, డిసెంబర్ 21, :తెలంగాణ కాంగ్రెస్‌లో అసమ్మతి తారాస్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఓ వైపు సీనియర్లు, మరోవైపు జూనియర్లుగా విడిపోయిన నేతలు.. అధిష్టానం నుంచి కొత్త దూత దిగ్విజయ్ సింగ్ వస్తున్నార అనే దండోరాతో అసంతృప్తులంతా సర్దుకున్నారు. ఆల్‌ఈజ్‌వెల్ అనకపోయినా.. ఆలోచిద్దాంలే అంటూ సయోధ్యకు సైడిచ్చేశారు. కొత్త కుంపటి రెండో దఫా సమావేశం వాయిదా పడింది.. ఈ క్రమంలో దిగ్విజయ్ సింగ్ హైదరాబాద్‌కు చేరుకుని.. తెలంగాణ కాంగ్రెస్ నేతలతో సమావేశం కానున్నారు. ఈ క్రమంలో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటుండగానే ఆ డిగ్గీరాజాకు అంత సీనుందా..? నిలువునా చీలిన తెలంగాణా కాంగ్రెస్‌కి ఆయనిచ్చే ఫెవికాల్ ట్రీట్‌మెంట్ సరిపోతుందా? అనే సందేహాలు పార్టీ క్యాడర్‌ని పొడుస్తూనే ఉన్నాయి. క్రైసిస్ మేనేజర్‌గా, ట్రబుల్ షూటర్‌గా దిగ్విజయ్ ట్రాక్ రికార్డ్ మీద స్పెషల్‌గా ఫోకస్ పడిందిప్పుడు.మల్లిఖార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, దిగ్విజయ్ సింగ్.. ముగ్గురూ కూడబలుక్కుని యుద్ధ ప్రాతిపదికన గాంధీ భవన్‌కి రిపేర్లు చేపట్టారు. హైకమాండ్ ప్రపోజల్స్‌ని జేబులో పెట్టుకుని మరో రెండురోజుల్లో హైదరాబాద్‌కు రాబోతున్నారు తాజా మాజీ పెద్దకాపు దిగ్విజయ్‌సింగ్. గతంలో అస్సోం, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలక్కూడా ఇన్‌చార్జిగా



చేసినప్పటికీ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌తో స్పెషల్ ఎటాచ్‌మెంట్ ఉంది దిగ్విజయ్‌కి. చాలాసార్లు సంక్షోభాల్ని చక్కదిద్దినప్పటికీ ఒకట్రొండు క్లీన్‌బౌల్డ్ సీన్లు కూడా లేకపోలేదు.ఏపీ విభజన ఎపిసోడ్‌లో డిగ్గీ ఫ్యాక్టర్ గట్టిగానే ఉంది. ఎంతో రిస్కు తీసుకుని ఏపీని విభవించినా పొలిటికల్‌గా కాంగ్రెస్‌కి దక్కింది మాత్రం గుండుసున్నా. తెలంగాణ ఏర్పాటు ద్వారా కాంగ్రెస్‌కు దక్కాల్సిన క్రెడిట్ దక్కకుండా చేశారని. సరైన ప్లానింగ్ లేకుండా రాష్ట్రాన్ని తీసుకెళ్లి కేసీఆర్ చేతుల్లో పెట్టారని దిగ్విజయ్‌పై పార్టీలో బ్యాడ్ ఒపీనియన్ ఏర్పడింది. పైగా? ఇప్పుడు తిరుగుబాటు చేసిన సీనియర్లలో చాలామంది దిగ్విజయ్ పట్ల సానుకూలత లేనివారే.కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఒక్కరే దిగ్విజయ్‌తో పర్సనల్ టచ్ మెయిన్‌టెయిన్ చేసేవారు. మాకు మళ్లీ దిగ్విజయే కావాలని అనేకసార్లు కోమటిరెడ్డి నుంచి అప్పీళ్లు కూడా వెళ్లాయి. ఇప్పుడు దూతగా వస్తున్న డిగ్గీరాజా.. కోమటిరెడ్డి గ్రూప్ వైపు సాఫ్ట్‌కార్నర్ చూపుతారా..? అనే సందేహాలు కూడా లేకపోలేదు.అప్పట్లో ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల్ని చక్కదిద్దడంలో ఆరితేరిన మరో నేత గులామ్ నబీ ఆజాద్. తెలుగు నాట కాంగ్రెస్ పార్టీకి స్వర్ణయుగంలా నడిచిన 2004, 2009 ఎన్నికల సందర్భాల్లో రెండుసార్లూ ఆజాదే ఇన్‌ఛార్జ్. ముఖ్యంగా తెలంగాణా కాంగ్రెస్ నేతల్ని డీల్ చేయడంలో ఆజాద్‌కు మంచి పట్టుంది. కాకపోతే.. ఆజాద్ ఇప్పుడు కాంగ్రెస్‌తో లేరు. బైటికెళ్లిపోయి డెమొక్రటిక్ అజాద్ పార్టీ పేరుతో కాశ్మీర్‌లో కొత్త పార్టీ పెట్టుకున్నారు. అందుకే.. సెకండ్ బెస్ట్ ఆప్షన్ డిగ్గీరాజా మాత్రమేనని నమ్మినట్టుంది హైకమాండ్. కాంగ్రెస్‌లో సంక్షోభాలు కొత్త కాదు. కాకపోతే.. గతంలో సంక్షోభాలకు ఇప్పుడు ముంచుకొచ్చిన సంక్షోభానికీ పోలికే లేదు. సీనియర్లు, జూనియర్లు.. అసలు కాంగ్రెస్, వలస కాంగ్రెస్ అంటూ నిట్టనిలువునా చీలిపోయింది టీ-కాంగ్రెస్. గాంధీభవన్‌లోనే అడ్డుగోడలు కట్టుకునే తీవ్రమైన పరిస్థితి. ఒకరి మొహాలు మరొకరు చూసుకోడానిక్కూడా ఇష్టం పడ్డం లేదు.చెయ్యిపార్టీలో పరిస్థితి పూర్తిగా చెయ్యిదాటిపోయింది. గంపగుత్తగా గోడ దూకినా దూకేస్తారనే స్థాయిలో శబ్దాలొచ్చేశాయి. జిల్లాల వారీగా పట్టున్న లీడర్లు లేక.. సతమతమవుతున్న తెలంగాణా బీజేపీ.. టీ-కాంగ్రెస్‌లో కొత్త కుంపటి మీద ఫోకస్ పెట్టేసింది. కొన్నాళ్లనుంచి సైలెంట్‌గా కూర్చున్న చేరికల కమిటీ ఛైర్మన్ ఈటెలకు చేతినిండా పని దొరకబోతున్నట్టు సంకేతాలున్నాయి. మీరొస్తామంటే మేమొద్దంటామా అంటూ గాంధీభవన్‌లో అసమ్మతులందరినీ టోకు పద్ధతిని ఆఫర్లు కూడా వెళ్లాయట. ఈ పరిస్థితుల్లో డిగ్గీ రాజా ఇవ్వబోయే ఫెవికాల్ ట్రీట్‌మెంట్ వర్కవుట్ అవుతుందా? ఆయన ఏ వర్గం వైపు మొగ్గు చూపినా.. మరో వర్గం నుంచి మంటలు రిపీటయ్యే ప్రమాదం ఉండదా?దిగ్విజయ్ సింగ్ వచ్చి సమస్యను పరిష్కరిస్తే మంచిదే అని ఒకరిద్దరు సీనియర్లు ఆశాభావంతో ఉన్నారు. కానీ.. ఇంత లోతైన సంక్షోభాన్ని కంట్రోల్‌లోకి తీసుకురావడం అంటే మాటలతో అయ్యే పని కాదు. అంత గొప్ప తంత్రవిద్యలు దిగ్విజయ్ దగ్గర ఏవేం ఉన్నాయన్న క్యూరియాసిటీ? తెలంగాణా పాలిటిక్స్‌ని మళ్లీ ఇంట్రస్టింగ్‌గా మార్చేసింది.

కానీ.. రాజస్థాన్, కర్నాటకల్లో ఇంతకంటే పెద్దపెద్ద క్రైసిస్‌లనే ఫేస్ చేస్తున్న కాంగ్రెస్ అధిష్టానం.. తెలంగాణా సంక్షోభాన్ని చూసి జడుసుకుంటుందా ఏంటి?సో.. డిగ్గీ రాజా ఎంట్రీతో ఎపిసోడ్ మొత్తం పూర్తిగా టర్న్ అయింది. జానారెడ్డిని థర్డ్ ఎంపైర్‌గా పెట్టి సమస్యను సర్దేద్దామని రేవంత్ గీసుకున్న స్కెచ్‌ని చించి పారేసింది హైకమాండ్. రేవంత్‌కీ, దిగ్విజయ్‌కీ గత పరిచయాల్లేవన్నది కూడా ఇక్కడ రిమార్కబుల్ పాయింట్. ఇప్పుడు కొత్త కమిటీల్ని మార్చి.. అసంతృప్తుల పేర్లను చేర్చి.. అంతకంటే కొత్తగా తయారు చేయడమైతే గ్యారంటీ. అంతమాత్రాన సీనియర్లు చల్లబడతారా.. వాళ్లు రిపీటెడ్‌గా అడుగుతున్న పీసీసీ ప్రెసిడెంట్ కుర్చీ మార్పును కూడా పరిశీలిస్తారా అనేది పార్టీ శ్రేణుల్లో సస్పెన్స్ నెలకొంది.

## అంతుచిక్కని వ్యాధి...

కరీంనగర్, డిసెంబర్ 21, :అదొక అందమైన కుటుంబం... భార్యాభర్తలు ఒకరికొకరు ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అల్లరిగా ఇల్లంతా సందడి చేసి పాప.. బాబులతో కలిసి ఆనందంగా జీవిస్తున్న వారిపై విధి పగబట్టింది. అంతుచిక్కని జ్వరాలతో డాక్టర్లకు అందని వ్యాధితో ఆ కుటుంబంలోని ముగ్గురు అకాల మరణం చెందడం కరీంనగర్ జిల్లాలోని గంగాధరలో తీవ్ర విషాదం నింపింది. విషయం తెలిసిన గ్రామస్తులతో పాటు, విషయం తెలిసిన వారు ప్రతి ఒక్కరూ ఎంత ఘోరం జరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలానికి చెందిన వేముల శ్రీకాంత్, మమత దంపతులకు సంతానం ఇద్దరు పిల్లలు. 20 నెలల వయసున్న కుమారుడు అద్వైత్ ముందుగా ఒక అంతుచిక్కని వ్యాధి బారిన పడ్డాడు. దీంతో కలత చెందిన తల్లిదండ్రులు స్థానికంగా ఉండే ఆసుపత్రిలో చికిత్సకు తీసుకెళ్లారు అయితే ఏమాత్రం ఆరోగ్యం బాగుపడక ఆ బాబు నవంబర్ 16 వ తారీఖున చనిపోయాడు. ఆ బాధ కొనసాగుతూ ఉండగానే వారి ఐదేళ్ల పాప అమూల్య కూడా అదే రకమైన వ్యాధి లక్షణాలతో ఆసుపత్రి పాలైంది. లక్షలు ఖర్చుపెట్టిన ఏమాత్రం అనారోగ్యం నుండి కోలుకోలేదు చివరికి నవంబర్ 29వ తారీఖున ఆ పాప సైతం అకాల మరణం చెందింది. నెల రోజుల వ్యవధిలోనే ఇద్దరు పిల్లల మరణంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా రోధిస్తూ ఉండగా చివరికి మమత కూడా అదే రకమైన లక్షణాలతో అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అంత బాధలోనూ భర్త శ్రీకాంత్ వెంటనే ఆమెను హైదరాబాదులోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించాడు. ఒకవైపు లక్షలు ఖర్చు అవుతున్నా ఆమెను బతికించుకోవాలని తీవ్రంగా తపనపడ్డాడు కానీ ఇది మాత్రం దారుణంగా పగ పట్టింది. ఆదివారం అర్ధరాత్రి మమత కూడా కన్ను మూసింది వరుసగా నెల సమయంలో కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ఒకరి వెంట ఒకరుగా మృతి చెందడంతో వేముల శ్రీకాంత్ తీవ్రంగా రోదిస్తున్నాడు. వాంతులు, విరోచనాలతో మొదలైన అంతుచిక్కని వ్యాధి కుటుంబాన్ని కబళించడంతో తన పరిస్థితి అత్యంత హృదయ విదారకంగా మారింది. పిల్లల కోసం దాదాపుగా 15 లక్షల వరకు వెచ్చించిన ఏ మాత్రం ప్రయోజనం లేకపోగా, తిరిగి పలు సోషల్ మీడియాలో వార్త పత్రికల్లో కథనాలతో కొందరు కనీసం మమతనైనా బ్రతికించడానికి తమ వంతు ఆర్థిక సాయం అందజేశారు. కానీ ఆ భర్త ప్రయత్నం విఫలమై తీవ్రవిషాదానికి గురిచేసింది .శ్రీకాంత్ పరిస్థితి చూసిన కుటుంబ సభ్యులు స్నేహితులు అతడ్ని ఓదార్చలేకపోతున్నారు.గ్రామస్తులు ఆందోళన చెందుతుండడంతో జిల్లాకు చెందిన వైద్యాధికారులు అప్రమత్తమై స్థానిక పీహెచ్సీ నుంచి అధికారులను శ్రీకాంత్ ఇంటిలోని మిగతా కుటుంబ సభ్యుల రక్త నమూనాల కోసం పంపి వివరాలు సేకరించారు. వారి మరణానికి గల కారణాన్ని ఇప్పుడే చెప్పలేమని తాము కూడా ఇలా ఆకస్మిక మరణాలను చూడలేదని అక్కడి సిబ్బంది అంటున్నారు. మరోవైపు మొదట్లో వాంతులు విరోచనాలతో బాబు చనిపోయినప్పుడే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకుని ఉంటే మిగతావారు బ్రతికేవారని గ్రామస్తులంటున్నారు. ఇప్పటికైనా స్పందించి ఈ విషాదానికి గల కారణాలను వెలికి తీస్తే ఈ సమస్యను ఇక్కడితో ముగించవచ్చని వారు కోరుతున్నారు.

## కొత్తగూడెం సీటు కోసం కర్చీఫ్

ఖమ్మం, డిసెంబర్ 21, :గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన నాయకుడు కారెక్కేశారు. అక్కడ కాంగ్రెస్ సీటు ఖాళీగా ఉందని భావించిన నాయకులు కర్చీఫ్‌లు వేస్తున్నారు. టికెట్ కోసం తన్నుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఎవరి స్థాయిలో వారు కుంపట్లు రాజేస్తూ పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పట్టు ఉండేది. గత ఎన్నికల్లో ఇక్కడ గెలిచింది కూడా కాంగ్రెస్సే. ప్రస్తుతం టీఆర్ఎస్‌లో ఉన్న వనమా వెంకటేశ్వరరావు.. 2018లో గెలిచింది కాంగ్రెస్ టికెట్‌పైనే. నాలుగుసార్లు హస్తం గుర్తుపైనే గెలిచారు వనమా. దాంతో నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఉన్న బలం.. ఓటు బ్యాంకుపై ఆశ పెట్టుకున్న నాయకులు.. వచ్చే ఎన్నికల్లో టికెట్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. పరస్పరం ఆధిపత్య పోరాటానికి దిగుతున్నారట. ఐక్యంగా కలిసి సాగితే ఇంకెవరైనా లబ్ధి పొందుతారని భయపడ్డారో ఏమో.. ఎవరి కుంపటి వారిదే అన్నట్టుగా ఉంది.కొత్తగూడెం ప్రస్తుతం జిల్లా కేంద్రం కావడంతో రాజకీయాల్లో వేడి కూడా పెరిగింది. మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, పార్టీ నేతలు యడవెల్లి కృష్ణ.. మరో ఇద్దరు నాయకులు సీటు కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. పొట్ల భార్య గతంలో సుజాతనగర్ నుంచి టీడీపీ టికెట్‌పై పోటీ చేశారు. ఆయన కూడా టీడీపీలో సుదీర్ఘకాలం పనిచేశారు. నియోజకవర్గాల పునర్విభజనలో సుజాతానగర్ కనుమరుగైంది. కాకపోతే ఆ నియోజకవర్గ పరిధిలోని చాలా ప్రాంతాలు ప్రస్తుతం కొత్తగూడెంలో చేరాయి. అందువల్ల తనది కొత్తగూడెం నియోజకవర్గమే అని పొట్ల వాదిస్తున్నారట. సీఎల్పీ నేత భట్టి.. పీసీసీ చీఫ్ రేవంత్‌తో ఉన్న పరిచయాలను.. అవకాశాలుగా మలుచుకునే పనిలో ఉన్నారట పొట్ల నాగేశ్వరరావు.ఇక్కడి నుంచి నాలుగుసార్లు పోటీ చేసిన యడవెల్లి కృష్ణ సైతం కాంగ్రెస్ టికెట్ తనకే అంటున్నారు. మూడుసార్లు కృష్ణకు మూడోప్లేస్ వచ్చింది. ఎమ్మెల్యే వనమాకు తోడల్లుడు. అయినా ఇద్దరికీ పడదు. వనమాతో ఉన్న విభేదాల వల్లే కొత్తగూడెంలో పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారట. ప్రస్తుతం కాంగ్రెస్‌లో రేణుగాచౌదరి వర్గానికి చెందిన నేతగా ముద్ర పడింది. పొట్ల, యడవెల్లి ప్రయత్నాలకు తోడు.. మరో ఇద్దరు స్థానిక కాంగ్రెస్ నాయకులు సైతం టికెట్ ఇస్తే పోటీ చేసి సత్తా చాటుతామని ప్రకటనలు చేస్తున్నారు.

## తెగేదాక లాగుతున్న సీనియర్లు

హైదరాబాద్, డిసెంబర్ 21, :తెలంగాణ కాంగ్రెస్ సీనియర్లు తాడోపేడో తేల్చుకోబోతున్నారా? వారి వ్యూహం ఏంటి? పీసీసీ చీఫ్ లక్ష్యంగా మొదలైన తిరుగుబాటు ఎటు దారితీస్తుంది? అధిష్ఠానం మౌనంగా ఉందా .. లేక వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందా?తెలంగాణ కాంగ్రెస్‌లో ఇన్నాళ్లూ అంతర్గతంగా ఉన్న పంచాయితీలు బహిర్గతం అయ్యాయి. సీనియర్లు ఓ జట్టుగా ఏర్పడ్డారు. బాహటంగానే రేవంత్‌కి వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. పీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి సైతం మీడియా ముందు మాట్లాడే పరిస్థితి ఎందుకు వచ్చిందన్నదే ప్రశ్న. ఇలాంటి అంశాల చుట్టూనే కాంగ్రెస్ రాజకీయం తిరుగుతోంది. సీనియర్ నాయకులంతా మరోసారి భేటీ కాబోతున్నారు. ఇదే సమయంలో ఒకరిద్దరు సీనియర్ నేతలతో ంఎఅఅ టచ్‌లోకి వెళ్లింది. త్వరలోనే ఢిల్లీకి పిలిచి మాట్లాడుతుందని సమాచారం. అయితే సీనియర్లు తాడో పేడో తేల్చుకోవాలని చూస్తున్నారట. అంతా ఏకతాటి మీదకు వచ్చి హైకమాండ్ ఎదుట తమ వాయిస్ వినిపించాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.సీనియర్ల ఎత్తుగడను తిప్పి కొట్టే ప్రయత్నం చేసింది రేవంత్ వర్గం. టిడిపి నుంచి వచ్చిన 50 మందికి పదవులు కట్టబెట్టారనే ఆరోపణలు చేయడంతో.. ఆ జాబితాలోని 12 మంది తమ పదవులకు రాజీనామా చేసి.. రివర్స్ అటాక్ చేశారు. దాంతో కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోయింది. రేవంత్ అనుకూల వ్యతిరేక వర్గాలు హోరాహోరీగా పావులు కదుపుతున్నాయి. ఈ క్రమంలోనే తమ బలాన్ని పదర్శించే పనిలో ఉన్నారు అసంతృప్త నాయకులు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నివాసంలో జరిగే తదుపరి సమావేశానికి ఎక్కువ మందిని పిలిచే పనిలో పడ్డారట.ఈ గొడవలపై ంఎఅఅ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్ కూడా ఫోకస్ పెట్టారు. ంఎఅఅ కార్యదర్శి నదీంజావెద్‌కు ఫోన్ చేసి మాట్లాడారట. సీనియర్ నేతలను సంప్రదించి.. వారి అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారట ఠాగూర్. సీనియర్లతో జావెద్ మాట్లాడేందుకు ప్రయత్నించినా.. అటు నుంచి పెద్దగా స్పందన లేదట. ఒకరిద్దరే టచ్‌లోకి వచ్చినట్టు సమాచారం. పనిలోపనిగా రేవంత్ వర్గంలోనూ చర్చించారట జావెద్. ఆ చర్చలు.. మంత్రాంగాలు ఎలా ఉన్నప్పటికీ.. సీనియర్లు మాత్రం వెనక్కి తగ్గే ఆలోచనలో లేనట్టు తెలుస్తోంది.సమస్య పరిష్కారం కోసం జరుగుతున్న ప్రయత్నాల్లోకి ప్రియాంకాగాంధీ సైతం ఎంట్రీ ఇచ్చారట. ఒకరిద్దరు తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో ప్రియాంకాగాంధీ మాట్లాడినట్టు చెబుతున్నారు. త్వరలోనే అందరినీ ఢిల్లీకి పిలిచి వ్యవహారాన్ని సెట్ చేసే యోచనలో ఆమె ఉన్నట్టు సమాచారం. హస్తినలో హైకమాండ్ ఏం చేస్తుందో ఏమో కానీ.. అసంతృప్త నాయకులు మాత్రం పీసీసీ నాయకత్వాన్ని మార్చాలని పట్టుబట్టే సూచనలు కనిపిస్తున్నాయి. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వచ్చే నెల 26 నుంచి పాదయాత్ర చేస్తున్నట్టు ప్రకటించారు. ఈలోపుగానే సమస్య పరిష్కరించే దిశగా అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చే పనిలో సీనియర్లు ఉన్నారట. అందుకే హైకమాండ్ ఏం చేస్తుంది? సీనియర్లు తెగేదాకా లాగుతారా? బుజ్జగింపులు వర్కవుట్ అవుతాయా? అని గాంధీభవన్ వర్గాలు ఆరా తీస్తున్నాయి.

## సెస్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం: చొప్పదండి ఎమ్మెల్యే



కొడిమ్యాల, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలంలో నల్లగొండ,తిప్పయిపల్లి గ్రామాల్లో సెస్ ఎన్నికల ప్రచారం చేసిన సుంకె రవిశంకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సెస్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొట్టేపల్లి సుధాకర్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి కొట్టె పెల్లి సుధాకర్ తో ఇంటింటికి తిరిగి రైతు సోదరులతో మాట్లాడి వినూత్న ప్రచారం నిర్వహించారు..ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అంటేనే పనిచేసే పార్టీ అని అభివృద్ధి చేసే పార్టీ అని ప్రతినిత్యం ప్రజలతో ఉండే పార్టీ అని రైతాంగం సమస్యలు తీర్చడానికి గ్రామాల అభివృద్ధి చేయడానికి నిరంతరం నేను మీ వెన్నంటే ఉంటానని , ఉంటున్నామని అభివృద్ధి చేసె టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగారావు , ఏఎంసి చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి,వైస్ పర్లపల్లి ప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ ఒల్లాల లింగాగౌడ్, తిప్పయిపల్లి, నల్లగొండ యువ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్లూరులో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

### పబ్లిక్ హెల్త్ సెంటర్ చైర్ పర్సన్ ఎంపీపీ బట్టు లలిత రమేష్




వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజా పాలన : కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని పబ్లిక్ హెల్త్ సెంటర్ చైర్మన్ ఎంపీపీ బట్టు లలిత రమేష్ అన్నారు. బుధవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలోని పీహెచ్సీలో పట్లూరు గ్రామ సర్పంచ్ దేర దేశి ఇందిర అశోక్ అధ్యక్షతన పట్లూరు, కొత్లాపూర్ గ్రామాల గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ సెంటర్ చైర్ పర్సన్ మర్పల్లి మండల ఎంపీపీ బట్టు లలిత రమేష్ మాట్లాడుతూ ప్రోటీన్స్ విటమిన్స్ మినరల్స్ పోషకాహారం ద్వారా అందించి రక్తహీనత తగ్గించి హిమోగ్లోబిన్ పెంచడమే లక్ష్యంగా న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. న్యూట్రిషన్ కిట్లలో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ మూడు బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్బెండజోల్ టాబ్లెట్, కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ ఏడు వస్తువులు ఉంటాయని వివరించారు. మర్పల్లి మండల జెడ్పిటిసి పబ్బె మధుకర్ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా సంతాన ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. గర్భిణీలకు ఏమాత్రము అసౌకర్యంగా శారీరక బడలిక కలిగినప్పుడు వెంటనే మీకు సమీపంలో ఉన్న పబ్లిక్ హెల్త్ సెంటర్కు వెళ్లాలని సూచించారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పట్లూరు గ్రామ సర్పంచ్ దేవర దేశి ఇందిర అశోక్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం గా భావించి ప్రతి గర్భిణీ డాక్టర్లు సూచించిన విధంగా సమయానికి మందులు వేసుకోవాలని హితవు పలికారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను ప్రతి గర్భిణీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారనడానికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమమే నిదర్శనమని కొనియాడారు. పట్లూరు గ్రామంలోని 22 మంది, కొత్లాపూరు గ్రామంలోని 6 మంది గర్భిణీలకు మొత్తం 28 కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత డాక్టర్ శంకరయ్య పబ్లిక్ హెల్త్ నర్స్ పుష్పలత హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తిరుపతయ్య సూపర్వైజర్ అమరేశ్వరి ఫార్మసిస్ట్ విజయ్ కుమార్ డాటా ఎంట్రీ ఆపరేటర్ గోవర్ధన్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చెయ్యండి



శంకరపట్నం డిసెంబర్ 21 ప్రజాపాలన్ రిపోర్టర్:ఖమ్మం జిల్లా కేంద్రంలోని వరకు బిజిఎన్అర్ కళాశాల గ్రౌండ్లో డిసెంబర్ 29 నుండి 31 జరగబోయే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు బహిరంగ సభకు మండలంలోని కార్మికులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు బుధవారము ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ముఖ్యఅతిథిగా రానున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది ప్రజాప్రతినిధులు వివిధ రంగాల ప్రముఖులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. శంకరపట్నం మండలం లోని అన్ని గ్రామాల్లోని వ్యవసాయాయ కార్మికులు రైతులు పాలుగొనాలని ఆయన పిలుపునిచ్చారు.

### పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బంధువులు



ప్రజాపాలన విలేకరిశంకరపట్నం డిసెంబర్ 21:శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన కల్లూరి లింగమూర్తి నెల రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా బుధవారం రోజు వారి బంధువులు చెందాల రూపంలో డబ్బులు వసూలు చేసి అక్షరాల 90,000 ల రూపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. బందువుల ధాతృత్వాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బంధువులు కుటుంబ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - మేడిపల్లి | - 9346970159 |
| వెంకటస్వామి | - మంచిర్యాల | - 9515048103 |
| ఎం. గైబులు | - వికారాబాద్ | - 9704570475 |
| టి.రాంబాబు | - శేర్లింగంపల్లి | - 6301925113 |
| సత్య కిషోర్ | - అమీర్‌పేట | - 6309723472 |
| బోడ మనోహర్ నంద | - కరీంనగర్ | - 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - ఖమ్మం | - 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - మధిర | - 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - పాలేరు | - 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - మధిర రూరల్ | - 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - ఎర్రుపాలెం మండలం | - 8501020885 |
| బుక్య.శ్రీను | - బోనకల్ | - 8688810293 |
| సి.మల్లేష్ | - ఇబ్రహీపట్నం | - 9618028334 |
| దుంపాల రాజేష్ | - మేడ్చల్ | - 9000178307 |
| వై.నర్సింహులు | - తాండూరు | - 7207677049 |
| టి.సురేష్ చారీ | - ఆసిఫాబాద్ | - 9000983108 |
| డి.భాస్కర్ | - బెల్లంపల్లి | - 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - జన్నారం రూరల్ | - 9493314399 |
| గొట్టె సురేందర్ | - మంచిర్యాల టౌన్ | - 9248528680 |
| గొడ్లబాబూరావు | - తల్లాడ | - 9848236015 |
| ఎల్.వెంకట్ | - మందమర్రి | - 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - కేతనపల్లి | - 9701844456 |
| సాయిబాబు | - భద్రాద్రి కొత్తగూడెం | - 9603149645 |
| ఎన్.బండయ్య | - చేవెళ్ల | - 9959032940 |
| నరేందర్ | - చేవెళ్ల | - 9490148304 |
| ఎం.పరమేష్ | - శంకరపల్లి | - 7989723793 |
| ఊదిరి మహేష్ | - చౌటుప్పల్ | - 9550941419 |
| జి.అర్జున్ | - శంకరపట్నం | - 7386777544 |
| ఎం.యాదయ్య | - చేవేళ్ల నియోజకవర్గం | - 8328236516 |
| ఎం.మురళీ | - షాబాద్ | - 9989770468 |


# జీసస్ జీవితం ఆదర్శ నీయం



మధిర డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు పట్నంలోని అజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకులు మధిర ఆశమిత్ర లంకా కొండయ్య నివాసంలో మంగళవారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిదిగా మధిర మున్సిపల్ చైర్మన్ శ్రీమతి లతా జయాకర్, వైస్ చైర్మన్ శ్రీమతి శీలం విద్యాలతా వెంకటరెడ్డి, ఎంపీపీ మొండెం లలిత వెంకయ్య విశిష్ట అతిధులుగా హాజరై సెమీ క్రిస్మస్ వేడుకలలో కేక్ కట్ చేసి ప్రతి మనిషి మానవ విలువలకు కట్టుబడి ఉండాలి అని యేసుక్రీస్తులాగా కరుణ, జాలి, దయ, ఓర్పు, సహనం కలిగి ఉండాలి అని, ఎదుటి వారిని మంచి మనసుతో అందరించాలి అని పాపాన్ని విడిచి దైవమార్గంలో నడిచినప్పుడే మానవతా విలువులకు అర్థం ఉంటుంది అని వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారుమదర్ థెరిసా లాగా కొండ య్య సామాజిక సేవలద్వారా మానవ సేవే దేవుని సేవగా భావించి సేవలు అందించటం అభినందనీయ%శీ% అని వారు అన్నారు. అనంతరం కేరళ భిషప్ ట్రైనింగ్ పూర్తి చేసిన దైవ సేవకులు తాళ్ళూరి బాలరాజు మైలవరం మరియు తెలంగాణ ట్రైబెల్ ఏవంజలిస్టు పాస్టర్ ఎన్ సుబ్బారావు యేసు క్రీస్తు జీవితం ద్వారా మానవాళి మనుగడ ఎలా ఉండాలో సంపూర్ణ%శీ%గా వివరించి దైవ ప్రార్ధనలు చేసినారు. అనంతరం న్యూ ఇయర్ క్యాలెండరును అతిధుల చేతుల మీదుగా ఆవిష్కరణ చేసి సంగస్తులకు వచ్చిన ప్రజలకు నూతన యెరూషలేము సంఘు%శీ% ద్వారా పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో లంకా సేవ ఫౌండేషన్ నిర్వహకులు లంకా కరుణ లియోనా, లంకా శ్యామ్ కుమార్, పండు, గోపీ, సాయి,నరేంద్ర, గోపీ యూత్ మరియు సంధ్య పాస్టర్ యోహాను కమల తెలంగాణ ఆంధ్ర రెండు రాష్టలా ఇన్సూరెన్స్ ట్రైనర్ ఎం శ్రీ మంత్ కుమార్ పాల్గొని క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియ పరిచినారు. వచ్చిన పెద్దలను లంకా సేవాఫౌండేషన్ నిర్వహకులు ఘనంగా సత్కరించారు.

## ఆలంపల్లి చాకలి గడ్డను చాకలి సామాజిక వర్గానికి కేటాయించాలి: ఆలంపల్లి చాకలి సామాజిక వర్గ సభ్యులు



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజా పాలన : మా జీవనోపాధి ఆలంపల్లి చాకలి గడ్డతో ముడిపడి ఉందని ఆలంపల్లి చాకలి సామాజిక వర్గ సభ్యులు బి. ప్రభు, నరేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గల ఆర్డిఓ కార్యాలయం అధికారిణి విజయ కుమారికి ఆలంపల్లి చాకలిగడ్డను చాకలి సామాజిక వర్గానికే కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత ముత్తాతల నుండి ఆలంపల్లి లో గల సర్వే నంబర్ 107 లోని 6 ఎకరాల 15 గుంటల భూమి చాకలి సామాజిక వర్గానికి కేటాయించారని స్పష్టం చేశారు. చాకలిగడ్డ ప్రాంతంలో నీటి వసతి పుష్కలంగా ఉతికిన బట్టలను అరవేయుటకు విశాల స్థలము ఉండడంతో మాకు కేటాయించారని గుర్తు చేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం స్టాండర్డ్ టెంపరేచర్ ఫ్రెజర్ ప్లాంట్ ప్రారంభించుటకు వికారాబాద్ మునిసిపల్ అధికారులు మాకు కేటాయించిన భూమిలో పనులు ప్రారంభించారని వెల్లడించారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు చాకలి సామాజిక వర్గానికి కేటాయించిన భూమిని ఆక్రమించి చాకలి సామాజిక వర్గ సభ్యుల రాకపోకలు కొనసాగించేందుకు నిషేధించారు. ఆలంపల్లి చాకలి గడ్డలో చాకలి సామాజిక వర్గం కులదైవం మడేలయ్య దేవస్థానం ఉన్నదని చెప్పారు. ప్రతి సంవత్సరం మడేలయ్య దేవస్థానంలో జనవరి మాసంలో జాతర చేయడం మా ఆనవాయితీగా మారిందని తెలిపారు. సంబంధిత అధికారులు మా కులదైవం మడేలయ్య జాతర నిర్వహించుటకు అనుమతించక పోగా మమ్మల్ని ఇక్కడికి రావద్దని వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు కేటాయించిన భూమిని మాకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీటి వసతి ఉతికిన బట్టలను ఆరేసుకోవడానికి విశాలమైన స్థలం ఉన్న ప్రాంతాన్ని మరోచోట చూపాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాండు సురేష్ పద్మ వరలక్ష్మి అనసూయ అనిత అశోక్ నాగేష్ నాగమణి అంతమ్మ బాలమణి జ్యోతి కృష్ణవేణి భారతమ్మ లక్ష్మి తదితర చాకలి సామాజిక వర్గం సభ్యులు ఉన్నారు.

## సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




మేడిపల్లి, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):క్రిస్మస్ ఉత్సవాలు పురస్కరించుకొని హబ్సిగూడలోని సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్లో బుదవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పండుగ సందేశాన్ని తెలిపే పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు థెరిస్సా, ఉపాధ్యాయులు అయుషా సుల్తానా, జుడిత్ మారియా, శైలజ, జ్యోతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిష్కారానికై కృషిచేస్తా: ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు (ప్రజా పాలన.) ప్రతినిధి.టి డబ్ల్యూ జె ఎఫ మహాసభల బ్రోచర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పెండింగులో ఉన్న జర్నలిస్టుల సమస్యల కృషికి ముందుంటా..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వాపురం మండల కేంద్రంలో ఈ నెల 28న జరుగనున్న పినపాక నియోజకవర్గ మహాసభల కరపత్రాలను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టిందని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు దూసుకు పోతుందన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు విస్తృత ప్రచారం చేసిది మీడియా మత్రమే అని, మీడియా సమాజ హితం కోసం నిరంతరం పాటు పడుతుందన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న సమస్యలను వెంటనే తీర్చేలా కృషచేస్తానన్నారు. త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పినపాక నియోజకవర్గ మహాసభలు ఆశ్వాపురంలో జరుగనున్న సందర్భంగా సభలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో టిడ్యబ్లుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ స్యులుడు వెలమ రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ములకలపల్లి గోపీనాథ్, తునటి నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు మండల కేంద్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజా పాలన : రాష్ట్రంలోని 9 జిల్లాల్లో శ్రీకారం చుట్టిన కెసిఆర్ న్యూట్రీషియన్ కిట్ల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గము పూడూరు మండల కేంద్రంలో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ల పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. కామారెడ్డి నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డి. వికారాబాద్ జిల్లా పూడూరులో జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిఖిల, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వర్చువల్ గా హాజరైన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. అనంతరం మహిళలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 9 జిల్లాల్లో శ్రీకారం చుట్టిన కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుందని స్పష్టం చేశారు. యావత్ మహిళా లోకం తరఫున మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆశీర్వాదాలు ముఖ్యమంత్రికి ఉండాలన్నారు. 9 జిల్లాల్లోని గర్భిణులకు పంపిణీ చేయనున్న కిట్లకు సంబంధించి రూ. 50 కోట్లతో గర్భిణులకు వరంగా మరో అద్భుతమైన పథకమని కొనియాడారు. ఆడబిడ్డలు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితం అవుతుందని భావించి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. రక్త హీనత తక్కువగా ఉన్న 9 జిల్లాల్లో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అత్యధికంగా ఎనీమియా (రక్త హీనత) ప్రభావం ఉన్న 9 జిల్లాలలో వికారాబాద్ జిల్లాలో ఎనీమియా వికారాబాద్ 79 శాతంగా ఉందని గుర్తు చేశారు. 9 జిల్లాల్లో 1.25 లక్షల మంది గర్భిణీలకు ఇది ఉపయోగపడనుందని చెప్పారు. మొత్తంగా రెండున్నర లక్షల కిట్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం రూ. 50 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. 9 జిల్లాల్లోని 231 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. వికారాబాదులో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 యూపిహెచ్సి లలో 4461 మందికి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. భారత దేశ మహిళలది ప్రపంచంలోనే గొప్ప సంస్కృతి అని వివరించారు. ఒక తల్లిగా, భార్యగా, సోదరిగా, కోడలిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎప్పుడు తన కుటుంభం గురించి ఆలోచిస్తుందన్నారు. కేసీఆర్ కిట్ తో సామాజిక కోణం కూడా ఉందని ఆడబిడ్డలకు ఒక మేన మామ లాగా ఒక అన్నగా, చిన్నారులకు తాత గా ముఖ్యమంత్రి కేసీఆర్ మరారన్నారు. ప్రతి పి హెచ్ సి లో ప్రజాప్రతినిధులు హాజరై కిట్లను పంపిణీ చేయాలన్నారు. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్ లను పోషకాహారం ద్వారా అందించి రక్త హీనత తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రీషన్ కిట్ల లక్ష్యం అని స్పష్టం చేశారు. ఒక్కో కిట్‌కు రూ. 1962 తో రూపొందించి, ప్రభుత్వం పంపిణీ చేస్తుందని చెప్పారు. 13-27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఒకసారి, 28-34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో రెండో సారి ఈ కిట్లను ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. న్యూట్రీషన్ కిట్లలో న్యూట్రీషన్ మిక్స్ పౌడర్, ఖర్జూర, ఐరన్ సిరప్ 3 బాటిల్స్, 500 గ్రాముల నెయ్యి, ఆల్‌బెండజోల్ టాబ్లెట్, కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ లు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఎనీమియా నుంచి విముక్తి కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవటం ఎక్కడాలేదన్నారు. గర్భిణీలకు వరంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. ఇప్పటికే మాతా శిశు సంరక్షణలో భాగంగా కేసీఆర్ కిట్ల పథకాన్ని దేశంలో ఎక్కడా లేనట్లుగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని కొనియాడారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 13,90,634 మంది లబ్ధిదారులకు, రూ. 243 కోట్లు విలువ చేసే 12,85,563 కిట్లు పంపిణీ చేశామన్నారు. రూ. 1261.61 కోట్లను ఆర్థిక సాయం కింద, డీబీటీ ద్వారా ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ కిట్ పథకం కోసం ఇప్పటి వరకు రూ. 1500 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయాస్తమాన పూజలు



మధిర రూరల్ డిసెంబర్21(ప్రజాపాలన ప్రతినిధి ప్రతిని) మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో బుధవారం నాడు జరిగిన ఉదయాస్తమాన పూజల్లో పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు పుణ్యవతి దంపతులు పాల్గొన్నారు. స్వామివారి 15వ మండల పూజల్లో భాగంగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అనంతరం మాలాదారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన దాత పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు పుణ్యవతి దంపతులు అయ్యప్ప స్వామి భక్తులకు, మాలధారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా దాత పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం అయ్యప్ప స్వాములు చేయటం అయ్యప్ప స్వామి కృప అందరికీ ఉండాలని వారు తెలిపారు అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథి విచ్చేసి కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు పుణ్యవతి దంపతులు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరూ అన్నదానాలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు అనంతరం పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు పుణ్యవతి దంపతులు సాయంత్రం జరిగే స్వామి అయ్యప్ప అయ్యప్పపడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి భక్తులకు మాలాదారులకు తీర్థప్రసాదాలు అందించి బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి దేవిశెట్టి రంగారావు పుల్లారావు నాగభూషణం సుబ్బారావు రమేష్ గాంధీ శ్రీనివాస్ కాశి వంకరపాటి నాగేశ్వరావు బాబు మేడం వెంకటేశ్వర రావు మైనీడి జగన్మోహన్ రావు స్వామి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, గాంధీ స్వామి ఎంఆర్సి రావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మేడిపల్లి, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ విఎన్ఆర్ గార్డెన్స్ లో హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్చ్ బిషప్ కార్డినల్ పూల ఆంతోని పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ రామ్మోహన్ మాట్లాడుతూనిరుపేదలు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అధికారికంగా పండుగలను నిర్వహిస్తుందని,అందుకే పేద కుటుంబాల్లో ఆనందం కోసం కానుకలు అందిస్తుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ పథకాలను కేంద్రంతో పాటు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి మధుసూదన్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ఉప్పల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ డివిజన్ల నాయకులు,క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్



మేడిపల్లి, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రామంతాపూర్ డివిజన్ గాంధీ నగర్లోని మల్టీ లెవెల్ ఫంక్షన్ హాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాస్టర్లకు, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిప్యూటీ ఆర్డిఓను కలిసి మెమొరాండం అందజేసిన సీపీఎం నాయకులు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి :నేర్రపల్లి గ్రామ భూసమస్యలు పరిష్కరించాలని డిప్యుటీ ఆర్డీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామెల్ , మండల కార్యదర్శి %ఎప్ర%. జంగయ్య బుగ్గరాములు, గణేష్, లింగస్వామి, జంగయ్య, రామకృష్ణ రెడ్డి, గిరి, యాదగిరి, రమేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అతి రుద్ర మహా యజ్ఞ సప్తాహం

### ఆధ్యాత్మిక సేవ మండల సమితి సభ్యులు తాండూరి రాజు భోగేశ్ పంతులు



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజా పాలన : లోక కళ్యాణార్థం అతిరుద్ర మహా యజ్ఞ సప్తాహ కార్యక్రమం సోమవారం చిగుళ్లపల్లి మైదానంలో ఘనంగా ప్రారంభమైందని ఆధ్యాత్మిక సేవ మండల సమితి సభ్యులు తాండూరి రాజు భోగేశ్ పంతులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితారౌ వందే పార్వతీ పరమేశ్వరౌ. సమస్త ప్రాణికోటి సుఖ సంతోషాలతో వర్ధిల్లేందుకు యజ్ఞ యాగాదులు హితోదికంగా తోడ్పడతాయని వివరించారు. యజ్ఞం నుండి ఉద్భవించే పలు రకాల సుగంధ ద్రవ్యాల సువాసనల పొగలు సమస్త భక్తకోటికి ప్రేరణగా ఉత్తేజితంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేటి ఆధునిక యుగంలో ఆధ్యాత్మిక దైవచింతన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. హింస ప్రవృత్తి నశించి సత్ప్రవర్తనతో మెలిగే జీవన స్రవంతిని యజ్ఞ యాగాదుల ద్వారా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం ఐదు గంటలకు ఓంకారము సుప్రభాతం ఐదు గంటల 30 నిమిషాలకు నగర సంకీర్తన 7 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము మాతృక నాంది అఖండ దీపారాధన ధ్వజారోహణము గోపూజ అంకురార్పణ యాగశాల ప్రవేశము బ్రహ్మాది మండల యోగిని వాస్తు క్షేత్రపాల నవగ్రహ సుదర్శన రాజశ్యామల నవార్ణవ మండపముల స్థాపన అగ్ని ప్రతిష్ఠ మహాన్యాస పూర్వక సంతత ధారాభిషేకము మధ్యాహ్నం మూడు గంటలకు మహాగణపతి హవనము అతిరుద్ర స్వాహాకారము శత చండీ రాజశ్యామల మహా సుదర్శన సంకల్పిత దేవతా హవనములు రాత్రి 7 గంటలకు మహా మంగళ హారతి వేద సేవ ఆశీర్వచనము తీర్థ ప్రసాద వితరణ రాత్రి 8 గంటలకు అఖండ భజన కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా మొదటి రోజు పూర్తయింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాజీ మంత్రి బిజెపి నాయకులు ఏ చంద్రశేఖర్ పూర ప్రముఖులు ఆధ్యాత్మిక సేవా మండలి సభ్యులు నగర ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ న్యూ లైఫ్ బాప్టిస్ట్ చర్చ్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ సీనియర్ పాస్టర్ బొంత శామ్యూల్ సజన్ కుమార్ ఆహ్వానం మేరకు మినీ క్రిస్మస్ వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డిని న్యూ లైఫ్ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు శాలువాతో సన్మానించినారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నందుకు సంతోషం వ్యక్తపరుస్తూ, న్యూ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రిస్మస్ పండుగ ప్రపంచవ్యాప్తంగా చాలా ఘనంగా జరుపుకుంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు గుండం మధు, శేఖర్, మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజలి సంతోష్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ నరేష్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, సాయిబాబా, శ్రావణ్, బొల్లు వెంకట్, పవన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఐ అద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా




శంకరపట్నం డిసెంబర్ 21 ప్రజాపాలన రిపోర్టర్: భారత కమునిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారము రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు, లక్షరూపాయల రుణమాఫీ, వృద్దులకి, వితంతువులకి,పింఛన్లు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాన్ని కల్పించాలని కోరుతు శంకరపట్టణం మండలం స్థానిక తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో . కామ్రేడ్ బోయిని అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. కన్నం సదానందం మండలసహాయకార్యదర్శి , తడవేణి రవి, జూల లచ్చయ్య, దొమ్మటి వెంకటస్వామి,కనకం మొగిలి, అన్నారపు లక్సమాన్, చిన్నవేణి హరీష్, గోలి నిర్మల, కూరపాటి రాజ శేఖర్, శాలిగాట్టి సారయ్య, బలిజ బుచ్చవ్వ, అలవాలా లలిత, హైమేదే, షేక్ హాలిమ్, లింగంపల్లి శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు అర్జీదారులు అధికసంఖ్యలో పాలుగోన్నారు .

## శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం వర్తక సంఘం



మధిర డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఆరవ రోజు పాసుర విన్నపం అష్టోత్తర పూజ పురప్పాటు సేవ,సేవా కాలం తీర్థ గోష్టి నిర్వహించటమైనది పాసురము,కంఠమాల ను శ్రీమాన్ తుమ్మల పూడి రామకృష్ణగారి కుటుంబ సభ్యులు మరియు మహంకాళి బాల వాసుదేవరావుకుటుంబ సభ్యులు సమర్పించబడినది. సాయంత్రం శ్రీ అమ్మవారికి ఊంజల్ సేవ దీపోత్సవం నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు శ్రీ రామ రామానుజా సుప్రభాత సంఘం మధిర వారి ఆధ్వర్యంలో మరియు అర్చక స్వామి శ్రీమాన్ ముత్తేవి సీతారామచార్యులు మరియు ముడుంబ రవి కిరణాచార్యులు చే కార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించబడుచున్నది ఆలయ కమిటీ వారు అమ్మవారిని తీసుకొచ్చి భక్తులుఅమ్మవారికి సారె తీసుకురాదలచిన వారు ఉదయం ఏడు గంటలకు మరియు సాయంత్రం 6:30 కు తీసుకొని రాగలరు

## జగన్ 50వ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి ఇబ్రహీంపట్నం ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా నాయకుడు తాళ్ల అఖిలేష్ గౌడ్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా హాజరు అయిన రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్ తండ్రికి తగ్గ తనయుడిలా ప్రతి గ్రామంలో వలేంటర్స్ ను నియమించి ప్రజల ఇంటి దగ్గరకే వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందేలా పాలన చేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో నే అతి తక్కువ సమయంలో మంచి ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకున్న డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు అలాంటి నాయకుడు పాలన తెలంగాణ రాష్ట్రం లో కావాలి రావాలి జగన్ కావాలి జగన్ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి గా బారి మెజార్టీ సీట్లతో గెలుపొంది జాతీయ నేతగా వివిధ రాష్ట్రల్లో వైయస్ జగన్ నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపేతం కావాలి జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలే దివించాలి అని కట్ట మైసమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోమంచాల మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్,మంచాల మండలం యువజన విభాగం నాయకుడులొంగరి యాదగిరి, సీనియర్ నాయకులుకర్నాటి. ముఖేష్ గౌడ్, బూడిద. మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# సినిమా షో

## 'పుష్ప 2' హడావుడి లేదంటున్న బన్నీ.. అదే టార్గెట్



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొంది గత ఏడాది డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పుష్ప సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సంచలన విజయాన్ని నమోదు చేసిన పుష్ప సినిమా కలెక్షన్స్ అందరిని ఆశ్చర్యపర్చాయి. పుష్ప భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పుష్ప 2 ను అంతకు మించి అన్నట్లుగా రూపొందించే పనిలో సుకుమార్ పడ్డాడు. పుష్ప 1 విడుదలకు ముందే పుష్ప 2 సినిమా యొక్క కథ సిద్ధం అయ్యింది. అంతా అనుకున్నట్లుగా జరిగి ఉంటే పుష్ప 2 సినిమా ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చిత్రీకరణ ప్రారంభం అయ్యి ఈ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఉండేది. కానీ పుష్ప 1 స్థాయిని మించేలా పుష్ప 2 ఉండాలనే పట్టుదలతో అల్లు అర్జున్ ఉన్నాడట. అల్లు అర్జున్ పుష్ప సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. పుష్ప 2 తో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని బన్నీ భావిస్తున్నాడట. అందుకే స్క్రిప్ట్ కే ఏకంగా దాదాపుగా పది నెలల సమయం ను సుకుమార్ కు బన్నీ ఇచ్చాడనే వార్తలు వస్తున్నాయి. తాజాగా 18 పేజెస్ సినిమా యొక్క ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొన్న బన్నీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పుష్ప 2 విషయంలో సుకుమార్ ను తొందరపెట్టను అన్నాడు. అంతే కాకుండా పుష్ప 2 సినిమాను పాన్ ఇండియా స్థాయిలో కాకుండా అంతకు మించి ఉండేలా ప్లాన్ చేస్తున్నాం అన్నాడు. భారీ ఎత్తున బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నారని తెలుస్తోంది.

## 'లవ్ టుడే' హిందీలో ఎవరు చేస్తున్నారు?



ఈ మధ్య కాలంలో తెలుగులో డబ్బింగ్ సినిమాలు ఊహించని విధంగా సంచలనాలు సృష్టిస్తున్నాయి. పేరు తెలియని స్టార్స్ సినిమాలు కూడా తెలుగులో రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతున్నాయి. ఇటీవల 'కాంతార' తరువాత ఉన్నంతలో రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన తమిళ డబ్బింగ్ మూవీ 'లవ్ టుడే'. జయం రవితో 'కోమాలి' మూవీని తెరకెక్కించి దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే మంచి పేరు తెచ్చుకున్నప్రతీప్ రంగనాథన్ తనే హీరోగా నటించి తెరకెక్కించిన మూవీ ఇది. ఈ కథ పట్టుకుని ఎంతో మంది చుట్టూ తిరిగి చీత్కారాలు ఎదుర్కొన్న ప్రదీప్ రంగనాథన్ చివరికి ఏజీఎస్ ఎంటర్ టైన్ మెంట్స్ వారిని ఒప్పించి తనే హీరోగా డైరెక్టర్ గా ఈ మూవీని రూపొందించాడు. నవతరం ఆలోచనలని వారి ప్రేమ కథల్ని ఆధారంగా చేసుకుని నేటి సమాజంలో సెల్ ఫోన్ పోషిస్తున్న పాత్రని కూడా కల్లకు కట్టినట్టుగా చూపించి సరికొత్త కథని ఈ మూవీతో ప్రధీప్ రంగనాథన్ అవిష్కరించాడు. తమిళంలో ఎలాంటి అంచనాలు లేకుండా తక్కువ థియేటర్లలో విడుదలై ఈ మూవీ అక్కడ సంచలన విజయం సాధించింది. కేవలం రూ. 5 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ మూవీకి తమిళనాట పెద్దగా థియేటర్లు ఇవ్వలేదు. మేకర్స్ కూడా అత్యంత తక్కువ థియేటర్లలో రిలీజ్ చేశారు. మౌత్ టాక్ సూపర్ బయటికి రావడంతో ఒక్కసారిగా తమిళనాట భారీ స్థాయిలో ఈ మూవీకి థియేటర్లు పెరిగాయి. దీంతో ఊహించని విధంగా ఈ మూవీ రూ. 100 కోట్లు కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలని షాక్ కు గురిచేస్తోంది. తెలుగులో ఈ మూవీని దిల్ రాజు రిలీజ్ చేశారు. తొలి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ ఆధిపత్యాన్ని చూపించింది. భారీ వసూళ్లని రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.

## 'అవతార్ -2' దెబ్బకి డిస్నీ షేర్లు ధమాల్!

'అవతార్-2' దెబ్బకి డీస్నీ షేర్ల పతనం మొదలైందా? 'ది వే ఆఫ్ వాటర్' రిలీజ్ కి ముందే క్షీణ దశలో షేర్లు రిలీజ్ తర్వాత ఒక్కసారిగా పతనం పరాకాష్టకు చేరుతోందా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. 'అవతార్-2' నిర్మాణం సహా డిస్ట్రిబ్యూషన్ లో భాగమైన డీస్నీ హాట్ స్టార్ కీలక భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే 'అవతార్ -2' బ్రేక్ ఈవెన్ వసూళు సాధ్యమేనా? అన్న నేపథ్యంలో మార్కెట్ లో డిస్నీ షేర్లపై ప్రభావం పడింది. ఆ సంస్థ షేర్లు భారీగా పతనం అవ్వడమే ఇందుకు సూచిగా కనిపిస్తోంది. ఏకంగా 52 వారాల డౌన్ లెవల్కి 'డిస్నీ' షేర్లు పడిపోవడం గమనార్హం. వాస్తవానికి



సినిమా రిలీజ్ కి ముందే డిస్నీ షేర్ల పతనం మొదలైంది. తాజాగా రిలీజ్ తర్వాత ఏకంగా 'అవతార్-2' పుర్ఫార్మెన్స్ మీద బేస్ అవ్వడంతో ప్రతికూల ప్రభావం చూపుతుంది. పెట్టుబడి దారులంతా గుండె గుప్పిట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితులు దాపరించాయి. మరి ఈ ఫేజ్ నుంచి బయట పడటం అంత సులభం కాదు. వసూళ్లు అనుకూలంగా ఉంటే షేర్ల పరంగా ప్రతకూలత తగ్గే అవకాశం ఉంటుంది. లేదంటే భారీగా నష్టాలు తప్పవని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ మధ్య 'బ్రహ్మాస్త్ర' సినిమాకు డివైడ్ టాక్ రాగానే పీవీఆర్ సంస్థ షేర్లు ఒక్కసారిగా పడిపోయిన సంగతి తెలిసిందే. రెండు రోజుల పాటు భారీ ఓపెనింగ్స్ సాధించినా అటుపై ఒక్కసారిగా థియేటర్లు వెలవెలబోయాయి. దీంతో మార్కెట్లో షేర్ విలువ డౌన్ అయింది. ఇప్పుడు అవతార్ ది అదే పరిస్థితి. అయితే అవతార్-2 వసూళ్లు పెరిగే అవకాశం ఉందని గెస్సింగ్స్ వినిపిస్తున్నాయి. భారత్ లో సినిమాకి ఆదరణ బాగానే ఉంది. పైగా వరల్డ్ వైడ్ క్రిస్మస్ హాలీడేస్ కూడా ఉన్నాయి. దీంతో ఈ పదిరోజులు సినిమాకి ఇండియా సహా పలు దేశాల్లో వసూళ్లు భారీగా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.

## సక్సెస్ పడ్డ ఏ ఒక్క యంగ్ డైరెక్టర్ ని వదలని సూపర్ స్టార్!

తమిళ్ సూపర్ స్టార్ రజినీకాంత్ సాలిడ్ సక్సెస్ ను దక్కించుకోక ఏళ్లు గడుస్తోంది. సూపర్ హిట్ కోసం సూపర్ స్టార్ యంగ్ అండ్ ట్యాలెంటెడ్ దర్శకుల వెంట పడుతున్నాడు. అందులో భాగంగానే పా రంజిత్.. కార్తీక్ సుబ్బరాజు.. నెల్సన్ దిలీప్ వంటి వారితో సినిమాలు చేశాడు.. ఇంకా చేస్తూనే ఉన్నాడు. తాజాగా రజినీకాంత్ దృష్టి యంగ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ పై పడిందని తెలుస్తోంది. జయం రవి తో కోమలి సినిమాను తెరకెక్కించి సూపర్ హిట్ దక్కించుకున్న ప్రదీప్ రంగనాథన్ మూడు సంవత్సరాల గ్యాప్ తీసుకుని ఇటీవల లవ్ టుడే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన విషయం తెల్సిందే. తమిళం లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న లవ్ టుడే ను తెలుగు లో దిల్ రాజు డబ్ చేసి విడుదల చేసిన విషయం తెల్సిందే. తెలుగు లో కూడా లవ్ టుడే కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. ఒక యూనిక్ సబ్జెక్ట్ తో సినిమాను చేసి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న ప్రదీప్ రంగనాథన్ కు రజినీకాంత్ నుండి పిలుపు వచ్చినట్లుగా సమాచారం అందుతోంది. మంచి కథను రెడీ చేస్తే రజినీకాంత్ డేట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పాడట. లైకా ప్రొడక్షన్స్ వారు వీరిద్దరి కాంబోలో సినిమా ను నిర్మించేందుకు సిద్ధం అయ్యారనే వార్తలు కూడా వస్తున్నాయి. మొత్తానికి ప్రదీప్ రంగనాథన్ యొక్క స్థాయి అమాంతం పెరిగి పోయింది. రజినీకాంత్ తో సినిమా చేసి సక్సెస్ దక్కించుకుంటే పాన్ ఇండియా స్థాయిలో ప్రదీప్ కు స్టార్ డమ్ దక్కడం ఖాయం. లవ్ టుడే సినిమా తో ఇప్పటికే పాన్



ఇండియా స్థాయిలో మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ఈ యువ దర్శకుడు కచ్చితంగా రజినీకాంత్ తో ఒక భారీ సినిమా ను తీస్తాడేమో చూడాలి. రజినీకాంత్ ప్రస్తుతం చేస్తున్న సినిమా పూర్తి అయిన తర్వాత ఈ సినిమా ఉండే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది ప్రథమార్ధంలో సినిమా ప్రారంభం అయ్యి ద్వితీయార్ధం చివర్లో సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.

## చెర్రీ-బన్నీ కజిన్స్ తో సీక్రెట్ శాంటా ఓ లుక్కేయండి

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం .. కుటుంబ అనుబంధాలను పెంపొందించడం నేటి అధునాతన ప్రపంచంలో అత్యావశ్యకం. బిజీ జీవితంలో పండుగలు పబ్బాల వేళ ఇంటిల్లిపాదీ ఒకచోట కలిసి సందడి చేస్తే అంతకుమించిన ఆనందం ఇంకేం ఉంటుంది. మెగావృక్షం (మెగాస్టార్) నీడలో పెరిగిన స్టార్ కిడ్స్ అంతా ఓచోట చేరి సందడి చేసేందుకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు. సంక్రాంతి- దసరా-వినాయక చవితి- రాఖీ- క్రిస్మస్ .. ఇలా పండగ ఏదైనా కానీ ఆ రోజు మెగా హీరోలు తమ అనుకూలతను షెడ్యూళ్లను బట్టి ఓ చోట కలిసి సెలబ్రేషన్ చేసుకునేందుకు ఆసక్తిగా ఉంటారు. మెగా- అల్లు కుటుంబాలు కలిసే పండుగలను జరుపుకుంటాయి. ఈసారి మెగా కజిన్స్ అంతా సీక్రెట్ శాంటా కోసం ఓ చోట చేరారు. క్రిస్మస్ ని పురస్కరించుకుని సీక్రెట్ శాంటా వేడుకకు చెర్రీ-బన్నీ జోడీ స్పెషల్ ప్లాన్ తో ముందుకు వచ్చారు. ఈ వేడుక ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఇందులో చెర్రీ- బన్ని జోడీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని ఫోటో ఫ్రేమ్ చెబుతోంది. ఈ పండగలో రామ్ చరణ్- అల్లు అర్జున్ వరుణ్ తేజ్-సాయి ధరమ్ తేజ్- వైష్ణవ్ తేజ్-అల్లు శిరీష్ పాల్గొన్నారు. ఆడపడుచుల్లో ఉపాసన రామ్ చరణ్- స్నేహ అర్జున్ - సుస్మిత- శ్రీజ- నిహారిక



తదితరులు బోలెంత ఫన్ ని ఆస్వాధించారు. సీక్రెట్ శాంటా అనేది బంధుమిత్రులు బహుమతుల ను సీక్రెట్ గా(ఎవరికి ఎవరు ఏం ఇస్తున్నారో ముందే తెలియదు) పంచుకునే ఆసక్తికర ఈవెంట్. అందరూ ఒక సమూహంగా ఏర్పడి దీనిని సెలబ్రేట్ చేయాలి. ప్రతి సభ్యుడు బహుమతిని అందించడానికి అజ్ఞాతంగా మరొక సభ్యుడిని కేటాయించాలి. మెగా కజిన్స్ అందరూ ఇందులో పాల్గొని కానుకలను ఎక్స్ ఛేంజ్ చేసుకున్నారు.. అదంతా బోలెడంత ఫన్నీ ఈవెంట్ గా మారింది. తాజాగా మెగా శాంటా ఈవెంట్ ఫోటోని ఉపాసన కొణిదెల తన ఇన్ స్టాలో షేర్ చేయగా వైరల్ గా మారింది. మెగా ఈవెంట్ గ్రాండ్ సక్సెసైంది. మెగా హీరోలంతా ఓచోట చేరి చేసిన సందడి ఇప్పుడు అభిమానులకు కన్నుల పండుగగా మారింది. ఇక ఈ ఫోటోగ్రాఫ్ ని సునిశితంగా పరిశీలిస్తే.. రామ్ చరణ్ తన ఫేవరెట్ పెట్ రైమ్ ని చేత్తో పట్టుకుని ఫోజిచ్చాడు. ఉపాసన బేబి బంప్ కనిపిస్తోంది. రామ్ చరణ్- ఉపాసన దంపతులు తమ మొదటి సంతానం గురించి ఎంతో ఆనందంగా వేచి ఉన్నారు. మెగాస్టార్ స్వయంగా ఈ శుభవార్తను అభిమానులకు చేరవేయడంతో సంబరాలు మిన్నంటాయి. చెర్రీ-ఉపాసన ఇరు కుటుంబాల్లో ఈ క్రిస్మస్ నిజంగా ఆనందాన్ని తెచ్చిందని చెప్పాలి. వచ్చే క్రిస్మస్ నాటికి చరణ్- ఉపాసన దంపతుల ఇంట్లో కొత్త అతిథి సందడిని చూడవచ్చు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989